శారదాపద్యవాచకములు

(ఏడవవాచకము.)

గ్రంథకర్త:

తేకుమళ్ల రాజగోపాలరావు.

560

1—9—1961.

(రెండవకూర్పు.)

1930

All Rights Reserved.

Price 8 As.] [వెల 8 అణాలు.

చెన్నపురి : ఆర్యభారతీ ప్రెస్సున
ముద్రితము:—1930.

కృతి సమర్పణము.

ఓమ్

పట్టిన పట్టువిడువక సాధించు దిట్టయై బ్రహ్మసృష్టికిఁ
బ్రతిసృష్టిగావించిన కౌశికమునీంద్రుని వంగడ
మునఁబుట్టి శ్రీరామచంద్రమూర్తిని
అయోధ్య కొసఁగిన తల్లికి
కళలఁబోషించుచు భాగ్యమును హెచ్చించుచు విజ్ఞాన-
మును వెదఁజల్లుచు నఖండప్రభతో భరత
వర్షమునంతను నేకచ్ఛత్రముగా
నేలిన తల్లికి
ఆసియా, ఐరోపా మున్నగు పంచమహాభూఖండములకు
జ్ఞానభిక్షనొసఁగి యుద్ధరించిన సిద్ధనాగార్జున
దిఙ్నాగాది విశ్వాదర్శకులఁగన్నతల్లికి
మాతల్లికి

ఆంధ్రభాషామతల్లికి

నేఁటి తనబిడ్డలయభ్యుదయమునకై యీ శారదావాచకములను
వినయముతో, భక్తితో
సమర్పించుకొనుచున్నాను.

శ్రీ శ్రీ శ్రీ

తేకుమళ్ల రాజగోపాలరావు.

విషయసూచిక.

విషయము.		పుటం.
1. భారతవర్ష విశేషములు	...	1
2. ఆంధ్రులు	...	3
3. మనభాష	...	4
4 పరమేశ్వరుఁడాంధ్రదేశమున స్థిరనివాస మేర్పఱచుకొనుట	...	5
5. సప్తర్షులు గోదావరిని దక్షవాటికకుఁ గొని తెచ్చుట	...	10
6. విఖ్యాతాంధ్రనగరములు	...	14
7. విద్యానగరనిర్మాణము	...	20
8. వ్యాసాదులు ఆకసమునుండి యాంధ్రమండలమును గనుంగొనుట	...	24
9. అగస్త్యుని యాంధ్రదేశయాత్ర	...	26
10. ఆంధ్రులు : ఫ్రెంచివారు	...	32
11. కృష్ణరాయల దిగ్విజయము	...	45
12. ఆంధ్రమూషకము	...	59
13. విజయవిలాసము కృతినిచ్చుట	...	,,
14. కృష్ణరాయల పట్టాభిషేకము	...	63
15. సూరకవి : గంగాభవాని	...	66
16. మహాకవీంద్రులు	...	67
17. మహాపురుషులు	...	72

శ్లో. నిరీశ్వరాః పరే దేశాః
ఆంధ్ర స్త్వేకోఽస్తి సేశ్వరః,
యత్రాఽస్తే భగవా న్విష్ణు
రాంధ్రనాయక సంజ్ఞయా.

ప్రా చీ న ము.

భారత వర్షవిశేషములు.

భీష్మపర్వము—౧-వ ఆశ్వాసము.

వారి నన నేల తొల్లియు వసుధ కై య
నేకనృపతులు పోరాడి రిట్లు నేల
వాలి కాదె భగీరథ రఘుయయాతి
నహుషముఖ్యులు విశ్రుతోన్నతులు గనిరి. 1

భారతవర్షమండలి యుదార విభూతి విలాసంబున కాస
పడి యెట్టివారును నీసునం బెనంగ కుండుదురె. దీనివిస్తారంబు
ఎను వివరించెద. 2

మలయ మనఁగ శుక్తి మంతంబు నా వింధ్య
మనఁగఁ బారియాత్ర మన మహేంద్ర
మనఁగ ఋక్షవంత మన సహ్య మన నిందుఁ
గులనగంబు లేడు పొలుచు నధిప. 3

ఎనియందు వివిధమణిగణంబులు సమకూర్పవచ్చు నసిన
ఖని విశేషంబులు సెప్ప నేల? మఱియు నుపమహీధరంబు
లనేకంబులు గలిగియుండు వానియందు. 4

ఇనుమును రాగియుఁ దగరం
బును వెండియుఁ బసిఁడియుం బ్రభూతము లై పే
ర్చిన సిరిఁ జేయఁగ నొప్పెడు
ఖను లెడనెడఁ బెక్కు గలవు కౌరవనాథా! 5

క. వెండియు ధనార్జనంబును
గొండలవలనను ఘటించు కానగు నేర్పుం
దండితనంబును బాడియు
నొండొంటికి మిగులఁ గలిగియున్న ట్లయినన్. 6

వ. గంగయుఁ దుంగభద్రయు వేత్రవతియు వేగవతియుఁ గృష్ణ
వేణియుఁ బెన్నయు యమునయుఁ దమసయు శరావతియుఁ
గావేరియు గోదావరియు నర్మదయు బాహుదయు సరయు
వును శతద్రువును వితస్తయు విపాశయుఁ దామ్రపర్ణియు
నను మహానదులు మఱియు ననేకసరిద్విశేషంబులునుం గలి
వీనివలన నానాముఖంబుల ధనధాన్యాది సంపదాగమం
బులు సొంపు మిగిలి యుండు.

క. ఎడనెడఁ బఱపై యొప్పెడి
యడవు లనేకములు వానియం దర్థము సే
రెడి వెఱవులు పెక్కులు చొ
ప్పడియుండు నయంబుతోడి బలిమి గలిగినన్.

వ. ఆంధ్రసింధుచోళాద్యనేక జనపదంబులీ భారతవర్షంబున
సమస్త వస్తు సంపత్సంపాదనంబు లయిన గుణవిశేష
బుల వెలసి పురుషార్థంబులకు ధర్మార్థకామములకుం గా
ణంబులై కమనీయంబు లగుచుండు.

క. వినికిఁ గలిగి రక్షించుచు
ననువున దయతోడి పాడి నాయతు లెల్లం
గొనుచుఁ దగ నేలి పొగడొం
దిన రాజున కుర్వి కామధేనువు కాదే? 1

ఆంధ్రులు.

యయాతికొడు కనువునకు సభానరుండుఁ జక్షువుఁ బరోక్షుండు ననువారు మువ్వురు పుట్టిరి. అందు సభానరునకుఁ గాలనాథుండుఁ గాలనాథునకు సృంజయుండు సృంజయునకుఁ బురంజయుండుఁ బురంజయునకు జనమేజయుండు జనమేజయునకు మహాశాలుండు మహాశాలునకు మహామనసుండు మహామనసునకు నుశీనరుండుఁ దితిక్షువు నన నిరువురు జన్మించిరి. అందుఁ దితిక్షునకు రుశద్రథుండు, రుశద్రథునకు హేముండు, హేమునకు సుతపుండు సుతపునకు బలియుఁ బుట్టిరి. ఆబలివలన నంగవంగకళింగ సింహపుండ్రాంధ్రులను పేళ్లుగలవా రార్వురు కుమారులు పుట్టిరి. వారలు తూర్పుదేశంబులకు రాజులయి యాదేశంబులకుఁ దమతమ నామధేయంబు లిడి యేలిరి.

—భాగవతము: నవమస్కంధము.

మన భాష.

ఆ. తెలుఁగ దేల యన్న | దేశంబు తెలుఁ గేను
దెలుఁగువల్లభుండఁ | దెలుఁ గొకండ
యెల్లనృపులు గొలువ | నెఱుఁగవే బాసాడి
దేశభాషలందుఁ | దెలుగు లెస్స.

—కృష్ణదేవరాయలు.

ఆ. జనని సంస్కృతంబు | సకలభాషలకును
దేశభాషలందుఁ | దెలుఁగు లెస్స
జగతిఁ దల్లికంటె | సౌభాగ్యసంపద
మెచ్చుటాఁడుబిడ్డ | మేలు గాదె?

—శ్రీడాభిరామము.

ఉ. అచ్చ తెలుంగు పద్దె మొక | టైనను గబ్బములోన నుండినన్
హెచ్చని యాడుచుందురది! యెన్నఁడుఁ బెద్దలు! పొత్తమెల్ల ని
ట్లచ్చ తెలుంగునన్నొడువ | నందుల చంద మెఱుంగువారు నిన్
మెచ్చరొ యబ్బురంబనరొ! మేలనరో కొనియాడరో కడున్.

—పొన్నికంటి తెలగన్న, యయాతిచరిత్రము.

క. మును మార్గకవిత లోకం
బున వెలయఁగ దేశికవితఁ | బుట్టించి తెనుం
గు నిలిపి రంధ్రవిషయం
బునఁ జనఁ జాళుక్యరాజు | మొదలుగఁ బలువుర్.

—నన్నెచోడుఁడు, కుమారసంభవము.

ద్వి. అరూఢగద్య పద్యాది ప్రబంధ
పూరిత సంస్కృత భూయిష్ఠరచన
మానుగా సర్వసామాన్యంబు గామి
జానుఁదెనుఁగు విశేషము ప్రసన్నతకు.

—పండితారాధ్యచరిత్రము.

ఉరుతర గద్య పద్యోక్తుల కంటె
సరసమై పరఁగిన జానుఁదెనుంగు.

—బసవపురాణము.

పరమేశ్వరుఁ డాంధ్రదేశమున స్థిరనివాస మేర్పఱచుకొనుట.

వ. సూర్యుండును నీశ్వరుని గౌరీవినాయకులను బరిజనంబుల నెల్లరను నాశ్రయించి వారి యనుగ్రహప్రసాదంబులు వడసి పరమేశ్వరుం దరిసి. 1

తే. బ్రహ్మవిష్ణుమహేంద్రాది పరివృఢునకు
నద్రిరాజకన్యకాన్యాస మన్వితునకుఁ
బ్రమథగణభూతభేతాళపరివృతునకు
హరున కినుఁడు నమస్కార మాచరించె 2

వ. ఇట్లు ప్రణామానంతరంబున భాస్వంతుండు గౌరీకాంతునకు నిజాగమనప్రయోజనం బెఱింగించి యాంధ్రదేశంబున కాహ్వానించుటయు. 3

ఆ. ఇనునితోడిచెలిమి । నిభరాజవదనుండు
విన్నపంబుచేసె । విశ్వపతికి
నమృతమథనవేళ । నావిర్భవుండైన
భుజగహారుఁ జూడఁ । బోద మనుచు. 4

సీ. విఘ్నాధినాథుండు । విన్నవించిన మీఁదఁ
బర్వతాత్మజ విన్నపంబు చేసెఁ
బర్వతాత్మజ విన్నపం బొనరించిన
వెనుకఁ గ్రౌంచఘ్నుండు । విన్నవించె
గ్రౌంచఘ్నుఁ డిట్లువిన్నవించిన యత్తఱి
మఱి విన్నవించెను । మాతృగణము
బ్రహ్మాదిమాతృవర్గము విన్నవించిన
వెంబడి భూతముల్ । విన్నవించె

తే. నిందుధరునకుఁ గైలాసమందిరునకు
నభవ! విచ్చేయు రవికిఁ బ్రియంబు గాఁగ
నమృతవారాశి నుదయించి । యాంధ్రభూమి
దక్షపురి నున్నయాదివ్యతనువుఁ జూడ.

వ. అని యిట్లు విన్నవించిన విఘ్నేశ్వరుని మీఁదియనుగ్రహం
బునను భవానిమీఁదికూర్మినిఁ గుమారునిమీఁది ప్రేమా
నుబంధంబునను బ్రాహ్మ్యాది మాతృగణంబులమీఁది ప్రీతిని
భూతంబులమీఁది యాదరాతిశయంబునను భాస్వంతుని
మీఁదిసంతోషంబునను మధ్యమలోకగమనోద్యుక్తుం డై
హరివిరించులం జూచి మహాదేవుం డిట్లనియె.

మ. కలవారందఱు దక్షవాటిగమనోత్కంఠాసముత్సాహదో
హాలు లైనారు సహస్రభానుఁడును నభ్యర్థించుచున్నాఁడు మఁ

గళదివ్యామృతలింగ దర్శనమునుం గర్తవ్య మంత్రభక్షమా
స్థలికింబోదమె యూరుపోకను వినోదంబుల్ పరీక్షింపఁగన్.

తే. పాయ కొకచోటఁ జనికిలఁ బడఁగ నుండ
నైనఫల మేమి యటువినోదార్థ మరిగి
సంచరింతముగాక యీ జలజహితుని
ధర్మ మార్జిత్యమును బొంద దక్షపురిని. 8

వ. అని యానతిచ్చి యాక్షణంబ. 9

క. చాటింపఁ బంచెఁ జంద్రకి
రీటుఁడు కైలాసనగపురీవీథుల ఘం
టాటంకృతితో దక్షుని
వాటికిఁ బయనంబు ప్రమథవరులకు ననుచున్. 10

వ. అప్పుడు భవాని భవుసన్నిధిఁ జేతులు మొగిచి యిట్లని
విన్నవించె. 11

తే. పుట్టినిలు గాన నాకు నెప్పుడును ప్రేమ
దక్షవాటికమీఁద నెంతయు ఘనంబు
సన్నిధానంబు సేయు మో చంద్రమౌళి!
యమ్మహాపురి భీమలింగమ్ము మీఁద. 12

తే. ఉత్తరంబునఁ గాశీపురోత్తమంబు
మోక్షలక్ష్మికి నెబ్భంగి మూల మయ్యె
దక్షిణంబున నాభంగి దక్షవాటి
మూల మాఁగావుతను భోగమోక్షములకు. 13

తే. కుంటికుదుపు లశక్తులు కుష్ఠరోగు
లంధులును వృద్ధులును బాలు రాదిగాఁగ

గాశి కరుగంగ లేవివి కారు లెల్ల
మోక్షమును బొందుదురుగాక దక్షవాటి. 14

మ. కలిదోషంబుననిష్ఠురాత్మకులునర్గామాంధులుం బాపక
ర్ములు నజ్ఞానదవాగ్నిదగ్ధులును నై ప్రోద్యన్మహారౌరవా
వలిఁగూలంగలదుష్టమానసులకుఁ వారాణసీతుల్యమై
గలుగుంగావుత ముక్తి దక్షపురి నీకారుణ్యసంభావనన్. 15

తే. సర్వలోకంబులకును మోక్షదుఁడ వైన
నీవు సన్నిహితుండ వై నిల్చినపుడు
దక్షిణాపథకాశి శ్రీదక్షవాటి
భువనమాన్యంబ కద నాకుఁ బుట్టినిల్లు. 16

వ. అని విన్నవించినయనంతరంబ యంబికావల్లభుండు, కైలాస
భవనంబుననుండి సకలపరివారసమేతుం డై దక్షారామంబు
ప్రవేశించిన. 17

శా. సంతోషించిరి దక్షిణాపథజనుల్ సాక్షాద్విరూపాక్షునిం
గాంతాసంయుతు నందివాహు శశిరేఖాజూటకోటీరు వే
దాంతాభ్యర్చిత పాదపంకజుని దక్షారామమధ్యంబునం
దంతర్సంభృతసౌఖ్యుఁగంటిమి దెక న్నారంగనం చెంతయున్.

తే. అని సమస్తజనంబులు నభినుతింప
నల్లనల్లన వేంచేసె నంధకారి
దక్షవాటికఘంటాపథంబునందు
హరిశతానందశక్రాదిసురలు గొలువ. 19

i, ఇట్లు భీమేశ్వరసదనాంతరంబుం బ్రవేశించి. 20

తే. గౌరవించెను విధి శిరఃకంపమునను
నాదరించెఁ బ్రియోక్తుల నబ్జనాభు

ఖేలించుమందస్మితమున మన్నించె శ్రకు
హారుఁడు గరుణించె సురలఁ గటాక్షదృష్టి. 21

చ. సకలదిశాముఖంబులు ప్రసన్నములయ్యెఁ బ్రదక్షిణార్చియై
యకలుషలీలఁ గైకొనియె హవ్యవహుండు హవిర్విభాగముం
బ్రకటితసౌఖ్యకారి యయి వాయక వీచె సమీరణంబు త్ర్యం
బకుఁ డట భీమనాయకుని మందిరమధ్యముఁ జూచునత్తఱిన్.

వ. ఇట్లు యోగీశ్వరేశ్వరుండు మార్గశిరశుద్ధ చతుర్దశియందు
రోహిణీనక్షత్రంబున సిద్ధయోగంబున భీమనాయకుని
యభ్యంతరమందిరంబునం బ్రవేశించి, కక్ష్యాంతరంబులు గడచి
గర్భగృహమండపంబున భీమనాథు నర్చించి యాపాదమస్త
కంబు తద్రూపంబు ముహూర్తమాత్రంబు చింతించి.

శా. కైలాసాచలకేళిమందిరుఁడు శ్రీకంఠుండు సోత్కంఠుఁడై
ప్రాలేయాచలరాజకన్యకయుఁ దాను బ్రహ్మాదిదేవవ్రజం
బాలోకింపఁగ నైక్యతం బొరసె దక్షారామభీమేశుతోఁ
ద్రైలోక్యంబును దివ్యలింగశివతాదాత్మ్యంబు వర్ణింపఁగన్.

వ. ఇట్లైక్యంబు నంది బ్రహ్మాదిదేవతలచేఁ బూజితుండై సంతు
ష్టాంతరంగంబున నప్పరమేశ్వరుం డిట్లని యానతిచ్చె.

తే. ఎల్లకాలంబు నుండెద నిచట నేను
మొదలి మామామ యారామపదమునందు
వెండిగుబ్బలిపై వేడ్క వీడుకొల్పి
మేరునగరాజుపైఁ గల మెచ్చువదలి.

— భీమఖండము.

సప్తర్షులు గోదావరిని దక్షవాటికకుఁ గొనితెచ్చుట.

శా. ఎంచన్ బెక్కువిశేషముల్ ధరణిలో నింపారుచున్నట్టి యా
పంచారామములందు దక్షిణమహాపాథోధితీరంబునన్
బంచబ్రహ్మమయామృతప్రకటశుంభద్దివ్యలింగాకృతిన్
మించుం గుబ్బలియల్లుఁ డొప్పెసఁగు భీమస్వామి యు
[ద్రాముఁడై. 1

వ. అమ్మహేశ్వరున కర్ఘ్యపాద్యాచమనీయార్థంబు తత్సమీపంబున గోదావరీవాహినిం బ్రవహింపంజేయువారై భారద్వాజాదిమహామునీంద్రులు కతిపయప్రయాణంబులు సలిపి యొక్కయెడం దమపురోభాగంబున. 2

తే. గౌతమీగంగ నాలోలఘనతరంగఁ
గేళిడోలావిహారసంక్రీడమాన
చక్రవాకబకక్రౌంచసారసాళి
హంసకారండవాటమాద్యద్విహంగ. 3

కనుంగొని యొండొరులం గాంచుచు. 4

. కంటిరే! ఘోరపాతకౌఘముల నెల్లఁ
గడిమి జంకించుచున్నది గంగ యిపుడు
వీచికాహస్తవిన్యాసవిభ్రమముల
ఘుమఘుమధ్వానహుంకారఘోష మెసఁగ. 5

తే. యక్షగంధర్వసిద్ధ విద్యాధరోర
గామరవ్రాత భరితోభయప్రతీర
పృథివి యెల్లను రక్షించు పేరటాలు
మమ్ము రక్షించు గోదావరమ్మ యెపుడు.

తే. అమృతమైనపయోధార నహరహంబు
సృష్టిగలజంతుకోట్ల వీక్షింతువీవు
జననివౌటకు నేమి సంశయము చెపుమ
గౌతమీగంగ! యుల్లోల ఘనతరంగ! 7

క. గోదావరి గోదావరి
గోదావరి యనుచుఁ బలుకు గుణవంతులకున్
గోదావరితల్లి సం
పాదింతుగదమ్మ నీవు భవ్యసుఖంబుల్. 8

క. కంబుశిశిరజతశుక్తివి
డంబసితచ్ఛాయకలిత డంబరములు నీ
యంబువు లమృతోపమరుచు
లంబా! మాకొసఁగుఁగాత మభ్యుదయంబుల్. 9

శా. ఆపాతాళగభీరనీరకసుధాహారామలచ్ఛాయకున్
ద్వీపాలంకృతికిన్ మహేంద్రనగరీనిశ్రేణికాయష్టికిన్
దాపోపాయవిధావిహర్త్రికి మహోదన్వద్దృఢాలింగన
వ్యాపారప్రతిపన్నసౌఖ్యకును సాష్టాంగంబు గంగమ్మకున్.

శా. రంభోరూకరశాతకుంభఘటధారాపూరణప్రక్రియా
గంభీరస్వనసాంద్రభిన్నకరిరాడ్గండూషనిర్భిన్నకున్
సంభావించి నమస్కరింతుము త్రిసంధ్యంబుల్ ముదంబొప్ప నీ
కంభోజాసనకుండికాంబుజవనీ హంసాభ గోదావరీ! 11

క. గౌతమికిఁ బంచమహా
పాతకపటలాంధకార పాటనవిధిరా
డ్గౌతమికి నమస్కారం
బాతతమతిఁ జేయుదము ప్రయత్నం బెసఁగన్. 12

వ. అని ప్రార్థించి యిట్లనిరి.

సీ. విచ్చేయుమమ్మ శ్రీ వృషభవాహనధర
సామజకటమదాసారధార
పయనమ్ము గావమ్మ భర్గజటాటవీ
కుటజశాఖాశిఖాకోరకంబ
రావమ్మ యాదిమబ్రహ్మదోఃపల్లవ
స్థితకమండలుపుణ్యైకతీర్థజలము
లేవమ్మ విశ్వంభరావధూటీకంఠ
తారమౌక్తికహారధామకంబ

తే. తెరలతో వీచికలతోడ దరులతోడ
విమలడిండీరఖండదండములతోడ
మురువు దీపింప నామోద మునుజవంబు
వడువునొప్పంగ గంగమ్మ నడువవమ్మ! 14

మ. అదె మాస్వామి సుధారసోద్భవుఁడు దక్షారామభీమేశుఁ డ
భ్యుదయంబొంది ప్రతిష్ఠఁ గైకొనెడు నంభోరాశి తీరంబునన్
బదమౌ షట్పదమాలికాపరిలసత్పాథోధునీసంపదా
స్పదనానా సలిలప్రవాహలహరీసంభార గోదావరీ. 15

ఆ. సోమశేఖరుండు భీమేశ్వరస్వామి
తివిరినాఁడు సుప్రతిష్ఠఁ బొంద

సోళఁదప్పకుండ విచ్చేయఁగా రాదె
త్ర్యంబకాద్రి సరసీధామలక్ష్మి. 16

మ. అని మెప్పించి మహర్షు లేద్వరును నత్యాశ్చర్య మొప్పన్ ప్రభా
వనిరూఢిం గాని వచ్చి రంధ్రవసుధావక్షోజహారావళిన్ [భా
మునుబృందారకసేవ్యమానసలిలన్ గోదావరీవాహినిన్
వెనుకన్ ముందఱఁ బార్శ్వదేశముల నావేశించి సేవించుచున్.

వ. అమ్మహాపుణ్యవాహినియును.

మ. కెలనన్ ముందఱ సిద్ధకింపురుషులుం గీర్వాణులు న్నాగసా
ధ్యులు విద్యాధరకిన్నరేంద్రులు సముద్భాషింప దివ్యాప్సరో
లలనాబృందము లాడ దానవులు పెల్లం గ్రొళ్లు పట్టంగ బొ
బ్బలు నార్పుల్ కటుసింహనాదములు నుత్తాలిల్ల ధాత్రీస్థలిన్.

చ. మలఁగి మలంగి భీమపతిమందిర మండలసిద్ధభూమికిన్
దొలఁగి తొలంగి యుచ్ఛలితతోయతరంగపరంపరోద్ధతిన్
జెలఁగి చెలంగి యారభటిశీర్ణధరాధరధాతురేణులన్
గలఁగి కలంగి పాఱె వడిగౌతమకన్యక దక్షవాటికన్.

తే. దేవదుందుభు లుడువీథిఁ దీటుకొలుప
నమరు లందంద పుష్పవర్షములు గురియ
మునిజనంబులు జయజయధ్వను లొనర్ప
దక్షవాటంబుఁ జొచ్చె గౌతమతనూజ.

సీ. త్ర్యంబకాచలశిఖాగ్రంబున నుదయించి
పొదలి మార్యావర్తభూమిఁ దఱిసి
మలఁగి దండకవనీమధ్యభాగమున నా
ప్రస్రవణాచలప్రస్థ మొఱసి

పట్టిసశ్రీవీర । భద్రేశు సేవించి
క్షేత్రసోమేశు మం । దిరము డాసి
యేచి యనంత భో । గేశ్వరస్థానంబు
రుద్రపాదములపైఁ । ద్రోవ గాఁగఁ
తే. గోటిపల్లిని కోమలాం । ఘ్రులకు మ్రొక్కి
కుండలాముఖదేశంబుఁ । గను స్తరించి
భీమమండలి డాపలఁ । బెట్టుకొనుచు
గౌతమీగంగ లవణాబ్ధిఁ । గౌఁగిలించె. 22
తే. నీరుకడఁగోళ్లఁగూడి ము । న్నీటిఁ గవయు
మొగులు బడి వాహినుల కెల్ల । మొరయవచ్చు
వార్ధు లేడింటికివలపు । వనిత యైన
మంగళోత్తుంగ గౌతమీ । గంగ యెదుర. 23

—భీమఖండము.—

విఖ్యాతాంధ్ర నగరములు.

కొండవీడు.

సీ. పరరాజ్య పరదుర్గ । పరవైభవశ్రీలఁ
గొన కొని విడనాడుఁ । గొండవీడు
పరిపంథిరాజన్య । బలముల బంధించు
కొమరు మించినజోడు । కొండవీడు
ముగురు రాజులకును । మోహంబు పుట్టించు
గుఱుతైన యురిత్రాడు । కొండవీడు
చటుల విక్రమకళా । సాహసం బొనరించు
కుటిలాత్ములకు గాడు । కొండవీడు

తే. ప్రవనఘోటక సామంత సరసవీర
భట నటానేక హాటక ప్రకటగంధ
సింధురారవ మోహన శ్రీలఁ దనరు
కూర్మి నమరావతికి జోడు కొండవీడు.

—చాటువు.

కొండపల్లి.

సీ. ప్రభవించె నే వీటఁ బర్వతాగ్రంబున
నరిగిరీశ్వరుఁడు శ్రీ నాయకుండు
వసియించె నే వీట వర్ణిత సాలాంత
రమున మూలస్థాన రాజమౌళి
యుదయించె నేవీట నుత్తరాశాతట
భూషణీకృతనింబ పుట్టలాంబ
వరియించె నే వీట వలదిశాకోణంబు
నందు గుబ్బటల మైలారమూర్తి
తే. వినుతిఁ గాంచె నే వీటను విప్రరాజ
వైశ్యశూద్రాది బహువిధ వర్ణసమితి
యట్టి పురరత్న మొప్పు భ వ్యాంబుజాత
మండితామర తరువల్లి కొండపల్లి.

—సకలనీతినిధానము.

బందరు.

సీ. శ్రీకంఠ వైకుంఠ సేవావికుంఠవం
దారు మందిరము బృం దారపురము
నిరతోత్స వైశ్వర్య నికరాభిభూతబృం
దారకపురము బృం దారపురము

సంతతాయాత యాచకజనవ్రాతమం
దార భాసురము బృందారపురము
సకలవర్ణాశ్రమాచార సంపత్సమం
దారతి భరము బృందారపురము

తే. శిల్పినర్తక వర్తక చిత్రకార
సూత్రకారాదివివిధ విచిత్రకృత్య
దానధర్మపర ప్రజోత్కరచకోర
కారవిందారి కరము బృందారపురము.

పోచిరాజు వీరకవి — భల్లాణచరిత్రము.

పిఠాపురము.

సీ. చక్రవాళాహార్యజలధితుల్యోన్నత
ప్రాకార పరిఖావిరాజితంబు
సాంద్రముక్తా సౌధచంద్రశాలానేక
భర్మనిర్మిత హర్మ్య శర్మదంబు
కరిసైంధవాందోళికాధేను ధనధాన్య
వన దేవగృహ సరోవర్ణితంబు
విమల చాతుర్వర్ణ్య విద్వత్కవిశ్రేష్ఠ
భటనటామాత్య విస్ఫారితంబు

తే. రాజమాహేంద్ర వరదుర్గ రాజ్యభూరి
భారసంభరణా శ్రాంత భాసమాన
రావుమాధవనృపపరిరక్షితంబు
భోగనికరంబు పీఠికాపురవరంబు.

కూచిమంచి తిమ్మకవి — లక్షణసారసంగ్రహము

రాజమహేంద్రవరము.

సీ. ఉండు నే పీట మార్కండేయమునినాథ
సజ్జలింగ మనంగ శాసనుండు
ప్రవహించు నే పీటి పశ్చిమ ప్రాకార
మొరసి గంగమ్మ సాగరముకొమ్మ
యావిర్భవించినాఁ డేపీటికోటలో
బలభేది మదనగోపాల మూర్తి
పాలించు నేపీటి ప్రాగుదక్కోణంబు
నుమ ప్రోది శ్రీమల్లగూరిశక్తి
తే. ప్రబలిధారసురత్రాణ భద్రజాతి
కరిఘటాసైన్యదుస్సాధ కనకలోహ
గోపురద్వారకవాట ప్రదీపితమతి
సాంద్రవిభవంబు రాజమహేంద్రపురము.

— కాశీఖండము

సోమరాజుపల్లి.

సీ. లవణాబ్ధివేలహేలాకాంచి యగునంధ్ర
ధరణీమండలికి ముత్యాల జల్లి
సంగ్రామ పార్థరాజన్యరాజశ్రీకిఁ
బెంపుమీఱిన జగజంపువెల్లి
దాతలు సముదంచిత ప్రసూనములు గాఁ
గామితార్థము లిచ్చు కల్పవల్లి
యఱువదినాల్గువిద్యలకు నపూర్వఘం
టాపథంబైన పట్టణమతల్లి

తే. పంటనృపకౌస్తుభములకుఁ ÷ బాఁ వెల్లి
కదన జయలక్ష్మి తొలుచూలు ÷ కన్నతల్లి
విపుల భుజదర్ప దర్పిత ÷ విమత రాజ
రాజహృద్భల్లి మా సామ ÷ రాజుపల్లి. శృంగార శాకుంతలము.

నెల్లూరు.

సీ. పాలించు నేపీట ÷ బ్రహ్మదవంద్యుండు
లీల మూలస్థాన ÷ లింగ గురుఁడు
దీపించు నే పీట ÷ దేవాలయంబులు
ధావళ్య నవసుధా ÷ ధౌతము లయి
ప్రవహించు నే పీట ÷ బ్రహ్మాండ కర్పరం
బొరసి మిన్నులుముట్ట ÷ నున్న పెన్న
చెలువందు నే వీటఁ ÷ జిరకాల జీవన
స్వర్ణాల చెఱువు సం ÷ పూర్ణ మగుచు
తే. ప్రజలకును మన్కి సకలసం ÷ పదల కునికి
భోగముల వీడు సురపతి ÷ పురికి నీడు
నమ్మికల టెంకి వైరులఁ ÷ జిమ్ముకొంకి
భాగ్యనికరంబు నెల్లూరు ÷ పట్టణంబు.

మంగళగిరి.

సీ. కల్యాణసరసిలోఁ ÷ గదిసి మజ్జన మాడి
ధౌత వస్త్రంబు లం ÷ దముగఁ దాల్చి
కుధరాగ్ర మెక్కి మా ÷ ర్కొండ లక్ష్మి భజించి
నరసింహునకు వంద ÷ నములు సేసి
మిరియంబు కలఁకువ ÷ మెదిపి చక్కెఱతోడ
గలిపి తియ్యని పాన ÷ కములు చేసి

స్వామి కర్పించి శేషమంబైన నగమును
భక్తుల కెల్లను బంచిపెట్టి
తే. నగము దిగి వచ్చి శివదర్శనంబు చేసి
దిగువ నరసింహు నిందిరాదేవిఁ గొలిచి
భోగమోక్షంబు లనుభవింపుదురు జనులు
సత్య మిది మంగళాచలస్థలమునందు. 8
సీ. వేంకటాచలమున వేసట నొందక
వడలు భుజింపఁగాఁ బొడము దప్పి
శ్రీరంగమున నాసదీఱంగఁ బొంగళ్లు
భోజనం బొనరింపఁ బొడము దప్పి
కాంచీపురంబులోఁ గాంక్ష తీరెడునట్టు
లిడ్డెనల్ భక్షింప నెసఁగుదప్పి
యాళగిరిస్థలమున నాపోవఁగా దోసె
లారగించిన బుట్టినట్టిదప్పి
తే. యర్చకస్తోమ హస్తశంఖాగ్రయుక్త
లలితగుడజలధారా ఘనళంఘళాయ
మానపానీయ మహిమచే నణఁచికొనును
జలజనాభుండు మంగళాచలమునందు. 9

పాలకొండసీమ.

శా. క్షేమాకీర్ణవికీర్ణధామములు నక్షీణేక్షురంభాటవీ
స్తోమంబుల్ బహుశాలిధాన్యతతులెచ్చోటఁ నదీమాతృ
గ్రామంబుల్ బహుళాగ్రహారములనేకంబుల్ ధరంజూడఁగా
క్షామం బన్నది లేదు క్షీరగిరి దేశంబందు నెప్పట్టునన్. 10

డిండిముఁడు మునులకుఁ జెప్పిన

విద్యానగరనిర్మాణము.

శా. విద్యారణ్యు లనంగ నెవ్వరతఁడే । విద్యం బ్రకాశించె ని
ష్పాద్యం బైనపురంబొనర్చువిభవం । బేలాగునంగాంచెనో
చోద్యంబయ్యెడి మీరువిన్నకథయుం । జొప్పు లెస్సగాఁ దెల్పుఁడీ
యాద్యంతంబునటన్న దత్సభికులా । హ్లాదంబుతో నుండగన్.

క. స్వామీ ! విద్యారణ్య
స్వాముల చరితంబుఁ దెలుపవలె నంటిరిగా
యీమానవులకు నమ్ముని
సామర్థ్యం బెఱుఁగ వశమె । జగతీరమణా! 2

మ. నరులజ్ఞానవిమోహితాత్ములగుటన్ । రక్షింపఁగా నెంచి శం
కరుఁడే శంకరుఁడై విభేదమతముల్ । ఖండించి వేదాంతశా
స్త్రరహస్యస్థితిఁ దెల్పఁగా నతఁడె వి । ద్యారణ్యమూర్తిన్ జగ
ద్గురుఁడై తోఁచెఁ దదీయవైభవము లెం । దున్ మెచ్చఁగా శక్యమే?

తే. సకలవిద్యాప్రవీణుఁడై । జనవరేణ్య
యమ్మహామౌని శ్రీలక్ష్మి । నాత్మఁ గోరి
మహితచింతామణీమంత్ర । మర్మ మెఱిఁగి
సాత్త్వికోన్నతిఁ బెక్కేండ్లు । జప మొనర్చె. 4

వ. ఇట్లుఖండవిద్యాసుధాసాగరంబునం బొడమినరత్నంబు కైవడిం
దనరు నమ్మహాలక్ష్మిం గూర్చి తదీయసాక్షాత్కారం బపేక్షిం-
చి యమ్మునీంద్రచంద్రుండు బహుకాలంబు తీవ్రతపంబు
సేయుటయుఁ దత్తపోగ్రతకుం గరుణించి యొక్కనాఁడు. 5

సీ. కనుబొమలు వెదఁజల్లు । కలికి చూపులతోడ
ముద్దుగుల్కు మెఱుంగు । మొగముతోడఁ
గుందంబు నడఁగించు । మందహాసముతోడ
విలసిల్లు వాలారు । వేణితోడఁ
మించుల నలరించు । మేల్మిసొమ్ములతోడఁ
దమ్మిపూ లమరుహ । స్తములతోడ
శ్రీహరికోనగోటి, । చెక్కు నొక్కులతోడఁ
దళుకుమించు కడాని । వలువతోడఁ

తే. గామునఁగన్నమ్మ నలమేని । సామి కొమ్మ
కమ్మపూరెమ్మ యపరంజి । కళుకుబొమ్మ
కలిమిముద్దులగుమ్మ స । త్కరుణ గ్రమ్మ
నమ్మునీంద్రుని ప్రోలఁ । బ్రత్యక్ష మగుచు. 6

తే. వరమునీశ్వర వేఁడుము । వరము లన్నఁ
గరములు మొగిడ్చి సంతోష । కరము గాఁగఁ
బరమసద్భక్తి వెలయఁ ద । త్పరమతీవ్ర
భాసమానస్థితుల్ మించఁ । బ్రస్తుతించి. 7

తే. అమ్మహాదేవితోడ ని । ట్లనియె నతఁడు
వేడ్కమీఱంగ నాపేర । వెలయునట్టి
పురముఁ గావింపవలయుఁ ద । త్పురమునందుఁ
జెలఁగి సతతంబు నీవు వ । సింపవలయు. 8

చ. అనవిని యిందిరారమణి । యమ్మునిచంద్రునితోడఁ బల్కె నో
వినుతగుణాఢ్య నీదువెను । వెంటనె వచ్చెదఁ బొమ్ము ముంగలన్
ఘనతరలీలలం బురము । గట్టుటకుం దగుచోటుగాక నన్
గనుఁగొనఁబోకు మియ్యెడనె । క్రమ్మఱు సన్మునిరాజశేఖరా.

వ. అనిన నమ్మహానుభావుం డట్లు తన యున్న చక్రవర్తికిం
జక్కని దక్షిణంబుగాఁ గతిపయప్రయాణంబులు సలిపి
ముందటఁ దుంగభద్రాస్రవంతిం గాంచి, యందుఁ గృతావ
గాహులై యచ్చటిమానులం దన్నదీతటప్రదేశప్రభా
వంబుఁ దెలుపం గోరినఁ బురాణజ్ఞు లగు వా రిట్లనిరి. 10

తే. మునుపు సుగ్రీవుఁడును వాలియును గడంగి
భండనముఁ జేసి రిచ్చటఁ బ్రబలుఁడైన
వాలి కలికి మతంగపర్వతము నెక్క
నల్ల రవిసూనుఁ డట శత్రుఁ డరుగరామి. 11

తే. అమ్మతంగమునీంద్రుని యాజ్ఞవలన
శాపయుక్తుండు గాన నాశైలమునకుఁ
జనఁగ భయమంది సుగ్రీవు జాడఁబోక
క్రమ్మఱును వాలి, యిది పూర్వకథ మహాత్మ! 12

సీ. ఇది నిజోన్నతశృంగహేవాకజితమేరు
కుధరమై తగుహేమకూటశైల
మది పతంగతురంగహారితప్రభాసంగ
మరకతశిఖర మహా మాల్యవంత
మిది వశ్యమునిదృశ్యహింతాలతాంచితమహా
భూమిజయుతఋష్యమూక శిఖరి
యది మతంగజబృంహితారవప్రతిరవ
ప్రదకంధర మతంగపర్వతంబు

తే. మునిజనోత్తమ కిష్కింధ యనఁగఁ దనరు
నిమ్మహాపుణ్యభూమి నీ విందు నిల్వ

నన్నా మనుటయు విని యామ్మహానుభావుఁ
డాత్మ నద్భుతమంద నయ్యవసరమున. 13

తే. తత్ప్రదేశంబునందు నెంతయును వింత
మీఱఁగా నొకకుందేలు సారమేయ
మును మహోద్ధతిఁ దఱుము నబ్బురముఁ జూచి
యౌర ! యిది యద్భుతం బని యాత్మ నెఱిఁగి. 14

క. వీరక్షేత్రం బగు నిది
గౌరవమున నగర మిచటఁ గావింప శుభ
శ్రీరంజిల్లు నటంచున్
సారమతిన్ సన్మహార్థచతురత వెలయన్. 15

సీ. కోట్లలో తెఱగంటి పాటలాధర లెల్ల
నాటలాడఁ దలంచ హాసుమించ
మేడలా మిన్నేటి జాడలానినయంచ
జోడు లాదటఁగాంచు సాబ గెసంగ
శాలలా నవరత్న జాలలాలిత కాంతి
లీలరాశినవింత మేలుఁజూప
బాలలా మరుని బాగాల లాఁగునఁ బల్కు
హేలలోఁ గోనఁజాలు నింపుమీఱ

తే. నవుర నిర్మించెఁ దనపేర నఖిలలోక
పాలకపురాధిక ప్రభాబంధురముగఁ
గరిమ దనరంగ విద్యానగరము నాఁగ
మెఱయుపురరత్న మాధరామరవరుండు. 16

క. అది మొదలిఱువదిపట్టము
లిదివఱకు నృపాలతిలక యిది మీఁదటన

ర్వాదియేండ్లు వెలయునట్లుగ
మొదటఁ నిర్ణయ మొనర్చె మునివరుఁ డెలమిన్. 1
— కృష్ణరాయవిజయము

సీ. ఎదురైనచోఁ దన మదకరీంద్రము డిగ్గి
కేలూఁతయొసఁగి యెక్కించుకొనియె
మనుచరిత్రం బందుకొను వేళ బురమేగఁ
బల్లకి కేలూఁతఁ బట్టి యెత్తెఁ
గోకటగ్రామాద్యనేకాగ్రహారంబు
లడిగినసీమలయందు నిచ్చె
బిరుదైన కవిగండ పెండేరములకీవె
తగు దని తానె పాదమునఁ దొడిగె
తే. నాంధ్రకవితాపితామహ యల్లసాని
పెద్దనకవీంద్ర యని నన్ను బిలుచునట్టి
కృష్ణరాయలతో దివి కేగలేక
బ్రతికియుండితి జీవచ్ఛవంబ నగుచు. 18

అల్లసాని పెద్దన.

వ్యాసాదులు ఆకసమునుండి యాంధ్రమండలమును గనుంగొనుట.

సీ. ఆంధ్రభూభువనమధ్యము పుండరీకంబు
సప్తగోదావర జలము తేనె
బ్రహ్మసంవేద్యాది బహుతీర్థములు తేటు
లకరులు చారుదివ్యస్థలములు

నా[illegible]ంబు లవణాబ్ధి వేలావిభాగంబు
కల్యాణభోగమోక్షములు తావి
దక్షవాటీమహాస్థానంబు కర్ణిక
హాంసంబు భీమనాయకుఁడు శివుఁడు
తే. గౌతమీసింధుకాంతేయ కణ్వనదులు
తుల్యభాగయునేలేఱు దుమ్మికొనలు
భువనసంభావ్యమైన యీపుణ్యభూమి
ఘనఘసంసారతాపశాంత్యౌషధంబు. 1

ఆంధ్రదేశపు సముద్రపు టలలు.

సీ. జనమేజయారబ్ధ సర్పాధ్వరాహూత
చక్షుశ్శ్రవస్సహస్రములఁ బోలి
బ్రహ్మాండమండల ప్రాసాదసంభార
హరిమణిస్తంభసంహతుల నాఁగి
జంభారిదోస్స్తంభ దంభోళిఖండితాం
జనశైలశిఖరపుంజములఁ బెనఁగి
సంహారసమయజంఝామారుతోద్ధూత
కాలాంబువాహసంఘముల గెలిచి
యాడుచున్నవి తీండ్రిల్లి యంబరమునఁ
జేయుచున్నవి త్రిభువనాశ్లేషకంబు
నబ్జనాభుని తూఁగు టుయ్యాలలు గంటె
వేనవేలు పయోరాశి వీచిఘటలు. 2

శా. కాశింజచ్చినయంతఁ గానిపడయుం గారాని కైవల్యము
క్లేశంబా నిట వేదనాయకునిచే లీలాగతిం జేరరా

రో శీఘ్రంబున మర్త్యులార! యను నాకరూపంబునన్ గ్రియునా
కాశాస్ఫాలనగౌతమీజలధిసంగస్థానకల్లోలముల్. 3

మ. అదె సంవేద్యము కోటిపల్లి యదె దక్షారామమన్ పట్టణం
బదె యభ్రంకషసౌధకూటఘన హేలావాస ముచ్ఛ్రాయసం
పద సొంపారెడు భీమలింగము మహాప్రాసాదభూమీధరం
బిదె సప్తర్షినదీప్రవాహ మిదె సంవీక్షింపుఁ డేకాగ్రతన్.

సీ. అదె పట్టిసస్థాన మందుండు వీరభ
ద్రేశ్వరస్వామి యర్ధేందుమౌళి
యదె పుండరీకాద్రి యచటమార్కండేయు
నిలువేల్పు ముక్కంటి వెలసెఁ దొల్లి
యదె కుమారారామ మాహాత్మ్యరేఖయు
చాళుక్య భీమేశు సదనవాటి
యదె కుక్కుటేశ్వరం బయ్యుపాంతము మేడ
హుంకారిణీదేవి యోలగంబు

తే. వాఁడె మాయింటివేల్పు పల్లవపురమున
నుండు లింగంబు ఫణిరాజ కుండలుండు
సప్తముని సింధుసంగమేశ్వరుఁడు వాఁడె
కుండలాముఖ మిదె మానికులవరేణ్య! 4

అగస్త్యుని యాంధ్రదేశయాత్ర.

వ. అనంతరంబు దక్షిణకాశీసందర్శనంబునం గాని కాశీవియోగ
వేదనాభారంబు డింపవడదని డెందంబున నిశ్చయించి మంద
మందప్రయాణంబులం గొందలిరాకుబోడిక ముందఱఁ బిలుంద

నడపించుచు నెడనెడఁ బుణ్యవాహినీతీర్థంబులఁ గ్రుంకులు
వెట్టి యిష్టమూర్తి నభ్యర్చించుచుఁ గొన్ని వాసరంబులకుఁ
గుంభసంభవుఁడు గోదావరి నారసి కొనుచు నాంధ్రదేశం
బున కరుగునప్పుడు. 1

2. అహారారంభములందుఁ బ్రస్రవణశైలాధిత్యకాకందరా
కుహరక్రోడ కటాహ గద్గద నటద్గోదావరీసింధువా
ర్లహరీశీకరమాలికాశిశిరముల్ పంపాసఖుల్ దండకా
హ్యానగ్రాహులు వాయువుల్ దపసికిం గల్పించెనాహ్లాదమున్.]

ఋషికిఁ బంపాసరో వీచి పృషత శిశిర
గంధవాహ ప్రవాహ సంబంధములును
గాశికాక్షేత్ర విప్రయోగ ప్రభూత
తాపశాంతి యొనర్పంగ నోప వయ్యె. 3

పట్టిస శ్రీవీరభద్రేశు సేవించి
తిలసోమనాథునంఘ్రులకు నెఱఁగి
పురశాసను ననంతభోగేశ్వరస్వామి
హిమశైల కన్యకాధీశుఁ గొలిచి
పద్మాద్రిపై రుద్ర పాదంబు లర్చించి
చేరి మార్కండేయశివు భజించి
కోటిపల్లీ తీర్థకుండలాముఖముల
నర్ధేందుధరు విరూపాక్షుఁ దలఁచి
పల్వలస్థానమున భూతభర్త నిలిపి
కొంత మున వృద్ధగంగను గ్రుంకు వెట్టి
క్షవాటిక సప్తగోదావరమున
మునిఁగి భీమేశ్వరునిఁ గాంచె మునివరుండు. 4

శా. ప్రాతఃకాలము తీవ్రభానుఁ డుదయింపన్ సప్తగోదావర
త్రఃపూరమునన్మునింగియభవున్ సోమార్ధచూడామణిన్
జ్యోతిర్లింగమయస్వరూపుఁ గొలిచెన్ సుద్ధాంతరంగంబునన్
శాతిప్రవత్యమహాప్రభావనిధి లోకపాముద్ర భీమేశ్వరున్.

మ. మునిచూడామణి యెల్లసత్కళలకున్ మూర్ధాభిషిక్తుండుగా
వున భూరికరణాంగహారములుతాన్ వుల్ మెచ్చికీర్తించుచున్
శనివారోత్సవవేళఁ గన్గొనియె నాస్థానంబునన్ రాజనం
దనయుండానును దేశిమార్గమునగంధర్వాప్సరోనృత్యముల్.

వ. అంత.

తే. కుంభజుఁడు దక్షిణాభిముఖుం డగుటయు
నదను వీక్షించి వచ్చెనో యనఁగ వచ్చె
శంబరారిప్రతాపాగ్ని సామిధేని
నవశరద్వేళ శ్రీభీమనాథుఁ గొలువ.

తే. జిగురుఁ గొన్న రజస్స్ఫూర్తిఁ జెఱఁగు మాసి
జలద కుంభోదకంబున జలక మాడి
మలయజాచ్ఛపయోధర మందలీల
దిగ్వధువులందు శుచిఁ బ్రవర్తించె నినుఁడు.

వ. అనంతరంబ.

తే. కార్తికికవేళ భీమశంకరుని నగర
వింధ్యసంస్తంభయిత దూతె విమల బుద్ధి
తొయ్యలియుఁ దానుఁ బుచ్చుల తోరణంబు
కలుష సంహతి సంహారకారణంబు
దక్షిణవారాణసి యగు
దాక్షారామంబు సొచ్చి తరుణేందుధరున్

వీక్షించిన గోలెను గా
శీక్షేత్రాలోకసుఖము । చేకుఱ ఋషికిన్. 12

క. క్లేశంబును సౌఖ్యంబును
నాశువునను గుంభజన్ముఁ । డభిమర్శించెం
గాశీవిరహము దక్షిణ
కాశీసంగమము వరుసఁ । గలిగినకతనన్. 13

వ. పరోపకారపరుం డైన వానికిఁ బుంఖానుపుంఖంబులు సంపదలు సంభవించుఁ దీర్ఘస్నాన దాన జప హోమ దేవతార్చనాదులు పరోపకారంబునఁ బోలనేరవు; పరోపకారంబు కంటె ధర్మంబు లేదు; లోకోపకారపరాయణుం డైన వాతాపితాపనున కింతలేసి ప్రయోజనంబులు సమకూఱకుండునె? యివ్విధంబున భోగమోక్షనివాసంబయిన దాక్షారామంబునం గొన్నిదినంబులుండి కొల్లాపురంబున శ్రీమహాలక్ష్మిదర్శింపం బోఁదలంచి యామైత్రావరుణి. 14

సీ. అంతః ప్రవాహియై । యావిర్భవించె నే
ధరణీధరము పొంతఁ । దల్లిఁ గాసి
పాఱె నే శైలంబు । పాదమూలంబున
గల్లేటితో వృద్ధ । గంగ వాసి
యుదయించె నేకొండ । యుత్తరాశారసా
తలకుక్షి స ప్తగో । దావరంబు
జనియించె నే శిలో । చ్చయము దక్షిణమునఁ
గణ్వవాహిని యుప్పు । కడలికొమ్మ
తే. పద్మగిరి తోడఁబుట్టు వే । పర్వతంబు
బలిసి యుండు నేయద్రికిఁ । బంచలింగి

యట్టి వీరభద్రాఖ్యమహాచలమున
కరుగుదెంచెను వింధ్యమదాపహారి.

వ. ఇట్లరుగుదెంచి లోపాముద్ర కిట్లనియె

తే. దక్షిణానంద విపిన మధ్యంబునందుఁ
గ్రతువిధి ధ్వంసవేళ దేవతల నఱకి
వీరభద్రేశుఁ డేయద్రి నెన్నుఁ దన్ని
గౌతమీవారిఁ దరవారిఁ గడిగి నాఁడు.

తే. పంకజక్ష్మాధరము వీరభద్రగిరియు
నంధ్రభూమికి వక్షోరుహద్వయంబు
భువన చక్షుఃకదంబ మంభోరుహాక్షి
గౌతమీగంగ ముత్యాల కంఠమాల.

సీ. ఎవ్వాఁడు డాచేతఁ గ్రొవ్వాఁడి నఖమునఁ
జిదిమె భాషాదేవి చిగురు ముక్కు
గనకమేఖల గ్రుచ్చి కట్టె నెవ్వాఁడు లీల
జెఱఁగుమైఁ బూపార్క మెఱుఁగుఁ బంప్లు
కోరకెవ్వాఁడు పదాంగుష్ఠభాగంబున
నుడురాజు పొట్టగు జ్జులుకనూఁదెఁ
దఱిగె నెవ్వాఁడు ఖడ్గ ధారాంచలంబున
నగ్నినాలుక లేదు నంటఁబట్టి

తే. మోదె నెవ్వాఁడు ముప్పది మూఁడు కోట్ల
వేలుపులఁ బొఱఁబొఱ వెన్వెంటఁ దవిలి
యట్టి శ్రీవీరభద్రుఁ డీ యద్రిమీఁద
భద్రకాళియుఁ దానుండుఁ బద్మనయన!

తే. బ్రహ్మసంవేద్య మాదిగాఁ బట్టి సాంతి
మతివ గోదావరీ నదీహారమునకు
నడుమ నాయకరత్నమై నలువు మిగులుఁ
బంచలింగాశ్రయము వీరభద్రశిఖరి. 20

వ. అని చెప్పి యచ్చోటుఁ గదలి కతిపయప్రయాణంబుల. 21

క. శ్రీరామంబునఁ బ్రా
చ్యారామంబునను గాది మారామమునం
దారాధిప చూడామణి
నారాధించెను మునీంద్రుఁ డతివయుఁ దానున్. 22

వ. అనంతరంబ కతిపయప్రయాణంబుల శ్రీశైలంబుదరిసి. 23

తే. అర్థిఁ గుంభోద్భవుం డిట్టు లనియె సతికిఁ
బద్మలోచన! చూడు శ్రీపర్వత మిది
పాయ కిం దుండుఁ బార్వతీప్రాణవిభుఁడు
మల్లికార్జున దేవుండు మదనవైరి. 24

తే. ధవళలోచన! శ్రీపర్వతంబు మహిమఁ
బ్రస్తుతింపంగ శక్యమే బ్రహ్మకైన
గండశిల లెల్ల శంభులింగంబులిందు
సిద్ధమునులిందు జరియించు చెంచులెల్ల. 25

క. చాలున్న నీదు ముక్తుల
శ్రీకాశీక్షేత్ర మెవ్వరికి నే; నికృం
బీకుధర మిచ్చు శిఖరా
లోకనమాత్రమున ముక్తు లుల్లసిలంగన్. 26

— కాశీఖండము.

ఆంధ్రులు : ఫ్రెంచివారు.

(రంగరాట్ఛందస్సు.)

సీ. ఘనుఁడు విద్యారణ్యుఁ డనుపుణ్యపురుషుండు
బహుళతరైశ్వర్య పదవిఁ గోరి
పరదేవతోపాస్తి బహుకాల మొనరింప
నయ్యంబ ప్రత్యక్ష మగుచు నీదు
కోర్కెలీడేర్తు నింకొకజన్మమున నంచుఁ
బలికిన నాతల పాటుఁ జెంది
సన్యసించినను దత్క్షణమున నాదేవి
సాన్నిధ్యయై మహైశ్వర్యసమితి
తే. బలము నొసఁగినఁ జింతించి తెలివిఁ గాంచి
విజయనగరాజ్యపురముఁ గావించి మించి
దీనిఁ బాలించుటకు యోగ్యుఁ డైన మేటి
యెవ్వఁడో యని యాత్మలో నెంచుకొనుచు.

తే. ఆమహారణ్యసీమ వేఁటాడువిజయ
నందనునిఁ జూచి యతని నానగరమునకు
శ్రీకరంబుగఁ బట్టాభిషిక్తుఁ జేసి
విజయనందనరాయలన్ బే రొసంగె. 2

చ. అతఁడు సమస్తభూమివలయంబు ననద్యవిశేష నీతి ప
ద్ధతిఁ దగ నేలుచుం గుటిల దర్పవిరోధి వరూథినీ హిమ—
పతతి సహస్రభానుఁ డనఁ బ్రస్తుతకెక్కి మనోజ్ఞభాషియై
హితజన పోషియై ప్రజలఁ జేకొని ప్రోచెను వన్నె వాసిగన్. 3

ద్వర్గ౦బున గర్భదారకుండను రాజకంఠీరవుం డుదయించి
నదిన ప్రవర్ధమానుండై వదాన్యగుణ విభాసమానుండై యా
నవనగరంబు పాలించుచుండెఁ దదీయకీర్తి నిఖిల దేశంబుల
ండి మెండుకొనినం జూచి కుముదుండు మొదలుగాఁ గల
దిగ్గజంబు లెనమండ్రు గోలకొండనుండి వెలువడి యా
ర్భదారకనృపాలుని రాజధాని యైన యయనపురంబుఁ జేరి
రివాకిట వచ్చు నెడ, నందు వడ్లకణజంబు ముందఱఁ జింది
న్న ధాన్యం బేర్పఱించు నేర్పరియే గర్భదారకుండని
చ్చటి వారలచే నెఱింగి యిట్టివాఁడు మన కేమి త్యాగం
ఁ బోయెడి నెందులకువచ్చితిమని కొంతచింతించి యతని
తం జేరి యాశీర్వదించిన నారాజన్యమూర్ధన్యుండు వారి
తరంగం బెఱింగిచెఱునవ్వు నవ్వుచునవ్విద్వన్నికరంబును
యాంతఃపురంబునకుం దోడ్కొని పోయి రంగలరారు
గారు పళ్లెంబులఁ జిరరత్నంబులగు నవరత్నము లుంచి, వేఱ
వడ్డించి భుజియింపుండని యుపచరించిన నయ్యర్థులతని
రతకు హెచ్చుగా మెచ్చినం జూచియనంతరంబ ప్రసా
ంబుగా భోజనంబుఁ జేయించి వలయు ధనకనక వస్తు
హన భూషణాంబరంబులు బహుమతులొసంగి యొసంగిన
పను వీడ్కొలిపిన వార లుప్పొంగి. 14

నిటువంటిదాత కలఁడే త్రిజగంబులలోన నెన్నఁగా
గుణాభిరాము యనిసారెకు సన్నుతిఁ జేసి గోలకొం
జని గర్భదారకు గుణాతిశయంబుల నెల్ల మేలు త
మకరాంక భూపతికిఁ బల్కిన నాతఁడుసంతసించుచున్.
దారకుఁ బిలిపించి గారవించి

ఛత్రపతి యనుపేరును వేత్రపురము
కోటి రాజ్యంబు రథరథ్య కుంజరములు
సన్నుతు లొసంగి పనుప నుత్సాహలీల. 16

ఉ. వేత్రపురంబుఁ జేరి కడు వేడుక మీఱఁగ దానధర్మముల్,
పాత్రమెఱింగి సేయుచును పారయశంబును గాంచి యెంతయుం
బుత్రులు లేమి డెందమునఁ బొక్కుచు నుండెడు గర్భదక్ష
చ్ఛత్రపతి క్షమాపతికి సారసనేత్రు దయాసమగ్రతన్. 17

క. శ్రీలక్ష్మమాంబయందున
శోలయనరనాథశౌరి సూనృతభాషా
శీలుఁడు పడమల ధరణీ
పాలుఁడుఁ దిరుమల విభుండుఁ బ్రభవించి రొగిన్. 18

వ. తద్వంశంబున. 19

సీ. నీలకంధరురీతి నీలకంధరు భాతిఁ
దనదాన విభవంబు ఘనతఁ గాంచ
రాజరాజును మీఱి రాజరాజును గేరి
తనమహైశ్వర్యంబు ఘనతఁ గాంచఁ
చిత్రభానునిఁ గెల్చి చిత్రభానునదల్చి
తన విక్రమోన్నతి ఘనతఁ గాంచ
హరినందనుని మించి హరినందను హసించి
తనమోహనాకృతి ఘనతఁ గాంచ

తే. నందగోపాల వంశరత్నాకరైక
పూర్ణచంద్రాయితాంగ విస్ఫూర్తి బొమ్మ
యావనీపాల రామానుజాంబికాత
నూజుఁ డగు తిరువేంగడేంద్రుండు వెలయు.

సీ. తిఱ్ఱివ్యాజముల్ ౯ దీర్పంపఁగల యుక్తి
తీఱని తగవులఁ ౯ దీర్చుశక్తి
యెటువంటి దొరనైన ౯ నెంత నీ వను పదు
ఫ్రాంసుభాషను కథల్ ౯ పల్కుముద్దు
సమయోచితంబుగా ౯ సభలఁ బల్కెడు నేర్పు
హితుల నేరముల స ౯ హించునోర్పు
తనకుఁ బ్రియోక్తు లందెదలుఁ బల్కఁ దగువీఁక
పురుషసింహ మనంగఁ ౯ బొసగుఁఢాక
తే. గాంచి యిల జాతిదొరల మె ౯ ప్పించి మించి
కవులఁ దనియించి చుట్టాల గారవించి
యహితుల నణంచి దిక్కుల ౯ యశము నించి
ప్రబలు శ్రీతిరువేంగడ ౯ ప్రభుకిరీటి. 21

వ. ఇవ్విధంబున మహాయోగశాలియై 1ఫ్రాంసు 2హింగ్లీజు 3దినమార్గ 4యొలందాయం పరుదొరు (?) 5పురతకేశు మొదలయిన యూరూజాతి 6ఫాదరులకుం దెలియని గూఢార్థంబులఁ దెలియంజేసి, వారిచే మేలుమేలని పొగడి కలుగాంచి యితరమతంబుల మర్మకర్మంబు లన్నియుఁ బరిశీలించి జ్ఞాననిధులయిన సకల కలావల్లభులగు త్రోటరమల్లు ప్రముఖులకు విశదపడని భావార్థంబుల మాటమాత్రంబున నాటలవలెఁ దేటపఱిచి,బుద్ధిమూర్తిభవించినట్లు, ధైర్యంబు సాక్షాత్కరించినట్లు,చాతుర్యంబు రూపంబు గైకొన్నట్లు నీతి యాకృతిం దాల్చినట్లు తేజరిల్లి, పరేంగితజ్ఞానంబును,

---

1 French, 2 English, 3 Danish, 4 Dutch, 5 Portuguese, 6 Father.

దారతమ్య విమర్శనంబును, ఘటనాఘటన సామర్థ్యం
బును, నుచితానుచిత కార్యవివేచనంబును గలిగి, యవ్యా
జపరోపకారమూర్తియై దిగంతవిశ్రాంతకీర్తియై ప్రవర్తిల్లు
నమ్మహాపురుషుని ప్రభఁజూచి సైరింపఁజాలక [1]ఫ్రాంసుకుం
పిణీ కార్యధురంధరుండై [2]జన్రాలు పట్టంబునం బూని
దొరతనంబు సేయుముశియనే [3]జన్రాలు కొన్నికుచోద్యం
బులుసేసి నానాట హెచ్చుగా మచ్చరించిన నాజాడ తెలిసి
యేవిధంబుననైన నితని మట్టుపెట్టెదనని యెంతెయుం బ్రం
తగించి సీమకు సూత్రంబులు పన్ని లక్షాంతరంబులు కర్చు
చేసి విస్తారంబుగాదస్తరంబులువ్రాయించి ఫ్రాంసురాజన్యు
న కాంజన్రాలు దుర్వ్యాపారంబు లెఱిఁగించి తత్క్షణంబు
న బదులు దొరను రప్పించి యాతనిచేత నాముశియనే
యను వానిఁబట్టి కట్టించి కొట్టించి గిడ్డంగిన వేయించి తన
మనంబునంగలచలంబంతెయుఁ దీర్చుకొని పద్దుచెల్లించితివని
యెల్లవారలుం గొనియాడఁ గుంపిణికి ముఖ్యమంత్రియై
యవతారపురుషుం డనఁదగిన దొరచేత మెప్పులొందుచుఁ
బెంపందినం జూచి నవాబులు సంస్థానపతులు సాటివారలు
వర్తకులు నాశ్చర్యంబునం బొదలి యిట్లనిరి. 22

సీ. జాతి [4]కౌంసెలు మేజాపల్కుపైఁ గొట్టి
లీల నేఘనుఁడు చెల్లించుకొనియె
సీమకట్టు ఫిరాదుచేసి దస్త్రాల్ వ్రాసి
యేతంత్రి [5]కప్తాను నెత్తిఁగొట్టెఁ

1 France, 2 General, 3 Bussy, 4 Council, Captain.

వగఁ బ్రాంసుదారలలోఁ గదగవుల కేర్పడి
యేచిటవరి నిర్వహించి మించెఁ
గరితోరు పట్నాలు గలుగుమంత్రులలోనఁ
జెలఁగి యేమేటి ప్రసిద్ధిఁ గాంచె
తే. సకల భాషలు మాటాడఁ జదువ వ్రాయ
నిపుణత వహించి యెవ్వాఁడు నెగడె జగతి
నట్టి తిరువేంగళేంద్రు గుణాతిశయము
లెలమిఁ బన్నగపతికైన నెన్న వశమె ! 23
సీ. ఏమంత్రి యుజ్జ్వల శ్వేతాతపత్రంబు
పరితాపమును జేయుఁ బగతురకును
నేజనపాలుని తేజంబు చీఁకట్లు
గ్రమ్మించు రిపుకోటి కన్నుఁగవల
కే నిజయోధయుఁ దానఘనుం డధి
కము సేయు వైరికో కానలంబు
నే మంత్రి సత్కీర్తి పోముఁ డింకించు ని
ర్జిదాశ్రి సేనాస ముద్రములను
తే. జగతి నే మేటి నిజధాక సాటియైన
మంత్రులకు గుండె గాలంబు మాడ్కిఁ దనరు
నట్టి తిరువేంగడేంద్రుఁ డీకైనయోధ
కలుగ నేర్చె నె యోధులో కముల యందు. 24
క. అతని కులపాలికామణి
పతిభక్తివిశాల బంధుపరిపాల యురుం
ధృతిసదృశలీల బుధస
మ్మతసద్గుణ జాల లక్ష్మమాంబిక వెలయున్. 25

చ. సతిపతు లిద్దరెంతయును సంతతిగాంచు తలంపునన్ మహా
వ్రతములుఁ దీర్థయాత్రలుఁ దపంబులు బ్రాహ్మణపూజలున్ శివా
యతనిలయంబులున్ వనచయంబులు సత్రము లగ్రహారముల్
వితతతటాకపాళి చలివేందర లచ్చపుభక్తి సేయఁగన్. 26

వ. ఇవ్విధంబున నవ్వధూవరులు సుపుత్రులఁ బడయుటకై కా
వించు పూజల శ్రీకృష్ణమూర్తి సంతసిల్లి తొల్లి నందునికా
తని కులంబున నవతరించెద నని వరం బొసంగినవిధంబు
తలంచి యీతిరువేంగడనాథునకు లక్ష్మమాంబికకుం గూర్మి
నందనుండనై యుద్భవింతుంగాక యని నిశ్చయించి. 27

మ. క్షితిలోఁ గోసలరాజవర్యుసుతకున్ శ్రీరాముఁడౌ పార్వతీ
సతికిన్ శక్తిధరుండు గల్గుగతిఁ గృష్ణస్వామి విఖ్యాతిగా
నతులప్రౌఢిని లక్ష్మమాంబసుతుఁడై యానందరంగక్షమా
పతిచంద్రుండన నుద్భవించెను గళాభాగప్రపూర్ణాకృతిన్.

క. అతనికి సహోదరుండై
మతి ధృతివితరణ కళాచమత్కారమహో
న్నతుఁడు తిరువేంగడ మహా
పతి యుద్భవమై చెలంగె బాలార్కుక్రియన్. 29

సీ. ధైర్యంబు సంతతౌదార్యంబు శౌర్యంబు
గాంభీర్య చాతుర్యకౌశలములు
మతిశక్తి ఘనయుక్తిమధురోక్తి పితృభక్తి
యుచితజ్ఞతయు నీవి యోర్పు నేర్పు
దాక్షిణ్యమును జల్లఁదనము చక్కదనంబు
రసికత యాశ్రితరక్షకతయుఁ

దారతమ్యప్రాప్తికతంత్రంబు శీలంబు
సత్యవాక్యోన్నతి చలము బలము

తే. సుగుణతోఁ బాలతోఁ దల్లి యొసరఁ గూర్చి
ప్రేమ నల్లారు ముద్దుగాఁ బెంచినట్టు
లఖిల సుగుణాభిరాముఁ డై యనుదినంబుఁ
ప్రబలె నానందరంగ భూపతి కిరీటి. 30

చ. తెలివికిఁ బుట్టినిల్లు జగతీశుల కెల్లను మేలుబంతి వి
ద్యల కొఱగల్లు తాలిమికిఁ దావు వదాన్యతకున్ నిధానమా
పుత్రులకును మెట్టపంట కవిభూసురవాటికిఁ గల్పవాటి యై
కలియుగకృష్ణమూర్తి యనఁగాం చెనురంగవిభుండు కీర్తులన్.

శా. అంతన్ వెంగలపట్టునం దనరు శేషాద్రీంద్రు సత్పుత్రియా
కాంతారత్నము రూపవిభ్రమకళాకారుణ్యదాక్షిణ్యవి
శ్రాంతిన్ లక్ష్మి నిమించుసద్గుణసమాజన్ మంగతాయీసతిన్
సంతోసంబునఁ బెండ్లియాడెవిభవైశ్వర్యంబులుప్పొంగగన్.

సీ. కన్నులా చిన్నారి పొన్నారికి బిడారు
చూపులా కరుణకుఁ బ్రాపుదాఁపు
బలుకులా సత్యసంపదలకుఁ బుట్టిల్లు
గుణములా యమృతానకు నిలయంబు
వితరణమా సదా విశ్వవిఖ్యాతంబు
శీలమా లోక ప్రసిద్ధికరము
చిత్తమా బహుధర్మచింతనాయత్తంబు
పుణ్యమా సౌజన్యమునకుఁ దావు

తే. నగుచు నే సతీమణికిఁ జెన్నలరు నట్టి
శ్రీమ దలమేలుమంగమ్మ చేయుపట్టి

నది మొదలు ప్రాజ్యసామ్రాజ్యపదవి రంగ
భూపతికి నాఁడునాఁటి కుప్పొంగఁ దొడఁగె.

వ. అంత.

గీ. సీమలోనుండి ఫ్రాన్సురాట్ఛేఖరుండు
పసిఁడిబెత్తంబు భూషణాంబరము లనిచి
కుంపిణి దుబాసితన మీయ సొంపుగులికి
రహి చెలఁగ మీఱె నానందరంగశౌరి.

క. ఆవిజయరంగ రాయుడు
ధీవరు సహజన్ములైన తిరువేంగడగో
త్రావిభుఁడు నాఁడునాఁటికిఁ
బూవులచే రెత్తినటులఁ బొసఁగి వెలింగెన్.

వ. తదనంతరంబ.

గీ. రాయసింహాసనాసీన రంగపతికి
శ్రీమ దలమేలుమంగాసతీమణికి ది
నప్రవృద్ధి ముద్దు విజయానందరంగ
చంద్రుఁ డుదయించె సత్కళాసాంద్రుఁ డగుచు.

సీ. ప్రభవమొందిననాఁడె ఫ్రాంసురాజేంద్రుండు,
బహుమానములఁ జాలఁ బనిచినదియుఁ
బలుకనేర్చిననాఁడె పాచ్చాయి మొదలైన
ప్రభువులు భృత్యులై పరగినదియు
నడువనేర్చిననాఁడె కడిమిసీమను సుబా
దొరతనంబు వహించి మెఱసినదియు
నాడ నేర్చిన నాఁడె యఖిలభూపతులచేఁ
గానుకల్ గప్పముల్ కాంచినదియుఁ

ఘవ నేర్చిననాఁడె కే విస్తారముండ
ధిపత్యంబుఁ బూని చెకలంగి నదియు
నకులజ ముద్దువిజకయా నందరంగ
నతికే కాక కలుగునే కే యితరులకును ? 39

మ్ముద్దు విజయానందరంగ నృపాలుండు బాలగోపాల
త్రివలె ముద్దుగుల్కుచు, సేతుహిమాచలాంతరధరా
యుం బంతయు నేకచ్ఛత్రాధిపత్యంబుగా నేలుచు రాయ
హాసనాసీనుం డగుటం జేసి ప్రబలుం డగుటయు నయ్యా
రంబున. 40

హిఁ బ్రబలిన ఢిల్లిదు
మ్మదుషా పాదుషా ధకరాధీశ్వరు హు
మ్మను నాజరుజంగుమ
మ్మనఁ జేకొనక మెలఁగెనట విని కినుకన్. 4

నాజరుజంగుసకత్వ మ్మడంచి
దక్షిణసుబ గట్టుకకొమ్మటంచు
హిరాయము మొహదీనుకఖాను నపుడు
షా పంప నతఁడు దోర్బలము మెఱయ. 42

ర వరూధినీసమేతుం డై బహుదూరంబు గడచివచ్చి
సురాజు సహాయంబు వడసినం గార్యసిద్ధి సులభంబగునను
పునఁబుదుచ్చేరికుంపినికిం గార్యస్వతంత్రియుఁ దంత్రియు
త్రియు నైనముద్దు విజయానందరంగనృపాలునకుం గాగి
వ్రాసిన నాతండ త్రైలుంగంతయు దొరయైనదూప్లెక్సు
రాజున కెఱింగించి పరమప్రయత్నంబున నతనిసమ్మతిలం
జితంత్రశక్తివలన సాతారానగరమున జెఱంబడియున్న

ఛందాసాహేబు న్వెడిపించి మొహదీను ఖానునకుంబాతచేసి పుదుచ్చేరినున్న రజాసాహేబునకు నవాబుతనం బిప్పించి యతని వెనువెంట విక్రమ విక్రమార్కులగు ఫ్రాన్సు సోల్జా రులను ససహాయ శూరులగు బారుసిపాయీలనుం గూర్చిన నారజాసాహేబును, చందాసాహేబును హిరాయిక మొహా దీను ఖానుండును నేకస్థులై ఫ్రాన్సు ఫౌజును మున్నిడు కొని, అనువరుద్దీను ఖానును నతని ఫౌజును నిమేష మాత్రంబున ముంచి; యూర్కాడు నాక్రమించి, యటు వెన్క మథుర, తంజాపురి, మైసూరు, ఇక్కేరి మొదలైన సంస్థానంబుల నిట్టట్టు గావించి;

తత్సమయంబున లక్షగుఱ్ఱంబులతోఁ దమపై దండెత్తి వచ్చి పుదవాపురి నాక్రమించుకొనిన నాజరుజంగు నా నెట్టు న నిలువనీయక తలుముఁగొట్టి గులాం నహుంషు మహమ్మదు ఖానుని దండంతయుఁ జూఱలాడించి, తురకతమాషుఖా నుని నిర్మూలంబు గావించి, నలుసింగుఖానుని దండంత జూఱలాడించి, మహమ్మదు అబరాల్ పాళయం బంతయు నెత్తి గొట్టించి, మహమ్మదల్లి ఖానుని ఫౌజంతెయుఁ బటా పంచలై పాఱందఱిమి, మఱియునుం గలుగు వీరాధివీరుల నెచ్చటను నఱకా లూఁద నీక చెల్లాచెదరు గావించి, పరా క్రమించిన నట్టియెడ నా హిరాయత మొహదీనుఖానుఁడు నాజరు జంగు దళంబునం జొచ్చి పీనుంగుపెంటలు గావించి పేర్చియార్చి యపగడంబుగా వారిచేఁ బట్టువడిన నాసుద్ది విని కిట్టల్కారెట్టింప సామాద్యుపాయభేదంబులం దంత్రం బులం బన్ని యన్నాజరుజంగుం ద్రుంగడంగించి, వారి

ద్బండంతయుఁ జూఁజలాడించి యెప్పటియట్ల హిరాయతు
మొహదీనుఖానుని నిజాము పట్టణంబునం బ్రతిష్ఠించి యత
నివలన వజాయరాయఁ డనుబిరుదుపేరును జెంగలిపట్టు
జిల్లా జాగీరునుం గుమారశేఖరుండైన ముద్దువిజయానంద
రంగరాయాగ్రణిపేర మూఁడువేల గుఱ్ఱంబులకు మనసుబా
దారతనంబును నవపత్తుమాయి నురాతఁబు మొదలైన
మహారాజలాంఛనంబులుం గైకొని దొరయైన డూప్లైక్సు
రాజేంద్రునిచేతను నానబాబునిజాములచేతను ననేక
స్తోత్రంబులం బడసి యపారంబైనకీర్తింగాంచిన సకలదేశా
ధీశు లానందకందళితహృదయారవిందులై. 43

సీ. సాతారలోనున్న । ఛందసాహేబును
జెఱఁబాపి పిలిపించు । నెఱతనంబు
ధృతి హిరాయిత మొహ । దీఁ ఖాను జతఁజేసి
యనవర్ధిఖానుఁ గొ । ట్టిన చలంబు
హెచ్చుగా దండెత్తి । వచ్చిన నాజరు
జంగును దునిమిన । సాహసంబు
నార్కాడు మొదలైన । యట్టి కర్ణాటక
సుబకు నబాబుఁగాఁ । బ్రబలు శక్తి
తే. ధాఁకగాఁ గృష్ణహద్దు క । న్యాకుమారి
దాఁకఁ గలిగినదేశ మం । తయును గట్టి
నట్టిసామర్థ్యము విజయా । నందరంగ
ఘనునకే గాక యొరులకుఁ । గలదె ధరను? 44
సీ. తనరాక విన్నమాత్రమున । బల్లిదుఁడైన
ఢిల్లిపాచ్ఛా గుండె । తల్లడిల్ల

తనఘాత విన్నయంతనె జయసింగును
భయపడి కాన్క కప్పము లొసంగఁ
దనపేరు విన్నంత దద్దరిల్లి నిజాము
ఫౌజు చీకాకుగా బరువులెత్తఁ
దనయాజ్ఞ బలు సుబేదారులు నితరదే
శాధినాథులు శిరసావహింప

తే. జగతిఁ బెంపొంద నాజరుజంగువంటి
వాని నవలీలఁ దెగటార్చి వన్నెవాసి
చెందినవజారత విజయానందరంగ
ఘనుని దృష్టికి నెవరైనఁగాని యెదురె.?

సీ. ఏఘను జయభేరికా ఘనధ్వని విన్నఁ
బరరాజహంసలు పరువులెత్తు
నే నరేంద్రుని ధాటి నీక్షించి నంతనే
భోగికులంబులు పుట్టలెక్కు
నే రాజు తేజంబు నిసుమంత విన్నంత
శత్రుచక్రంబులు సంచలించు
నే నృపకేసరి హెచ్చుఘాతను విన్న
వైరికుంజరపాళి పూరిఁ గఱచు

తే. నట్టి యానందరంగధరాధినాథు
బలపరాక్రమవైఖరిఁ బ్రస్తుతింప
వశమె మహిలోన మనవంటివారి కంచుఁ
బొగడుచును దమతమ దేశములకుఁ జనిరి.

కృష్ణరాయల దిగ్విజయము.

మ. పురసంరక్షణ దక్షులౌ జనులకున్ బుద్ధిస్థితుల్ దెల్పి భూ
సురసందర్శిత దివ్యలగ్నమహిమల్ బొల్పొంద నందంబుతో
స్థిరశౌర్యోన్నతి జృంభమాణగరిమన్ దిగ్జైత్రయాత్రామతిన్
బెరవొప్పన్ బురిచెంతలన్వెలిగు డార్వేయుఁగంబంచెన్వేసన్.

ఉ. పంచి సమంచితస్థితి సభాసదులన్ విలసత్కృపన్ విలో
కించి ధరాసురేంద్రులకుఁ గీర్తిచెలంగ సమస్తవస్తువుల్
మించిన, వేడ్క దానము లమేయగతిన్ ఘటియించి విస్ఫుర
త్కాంచన భూషణావళి తద్ద్యుతిరంజిత దివ్యమూర్తినిన్. 2

చ. వరమతి సద్గుణప్రకటవైభవ నిర్జితశారదాంబయే
తిరుమలదేవి కప్పురపు దీవెన వీడెమొసంగ పంపఁగా
నరవరమౌళి దివ్యశకునమ్ములు గన్పడ భద్రదంతిపై
సరగున నెక్కి ఛత్రమును చామరముల్మెఱయంగ నెంతయున్.

సీ. అనవద్య చిత్రవాద్యస్వనంబులతోడ
భేరీ విరావముల్ బోరుకలఁగ
గంధేభ ఘీంకార ఘనతరధ్వనితోడఁ
దురగ హేషారవస్ఫురణ మెనయ
వరభూసురాశీరవ ప్రభావముతోడ
వంది మాగధ శబ్దబృంద మొనర
సకలాభరణ పంక్తి చకచకద్యుతితోడ
సురుచి రాయుధదీప్తి సొబగు మీఱ

తే. సరస మన్నీలు దమువార్లు చతురవితత
సకలసేనా సమేతులై సంనడింప
రమణఁ జెలువందు రాజమార్గమున వచ్చె
రమ్యగుణశాలి శ్రీకృష్ణరాయ మౌళి.

తే. అతని మహిమకుఁ జాల సంభ్రమము నొంది
విరులవానలు గురియించు వేల్పులనఁగ
విమలసౌధాగ్రములనుండి వేడుకలర
సేసజల్లిరి పురిలోని చెలువ లపుడు.

క. ఇటువలెఁ బురంబు వెలువడి
కటుగృహమున నిలిచి ఘనశుభప్రదవేళన్
జటుల చతురంగసేనా
ర్భటులెసఁగన్ నడచె దిశలఁ బ్రతిరవ మడరన్.

మ. చని ప్రాగ్దక్షిణపశ్చిమోత్తర విదిగ్జాలంబునన్ వైరి
ర నృపాలావలిఁ జుట్టుముట్టుకొని యారాజ్యంబునంగల్గ
ధనముల్గొందడిఁ మూఁకలాఁగుటయు మార్దవ్వల్లిలతో సర
న్య నిరూఢించదధీశులెంతయును జన్యప్రౌఢిమన్ గ్రమ్మఱ

సీ. రటితదిక్తటనటత్పటపటార్భటులతో
ఘోరమైన తుపాకి గుండ్లచేత
దవ్వుదవ్వున హెచ్చి తివ్వతివ్వనవచ్చి
ప్రసరించు రాచూరి బాణములను
పెల్లుగా వెసఁ జిత్తజల్లుగా వెదఁజల్లు
పెంపరుల్ పెంపారు నంపగముల
ధాటీగతి నటింప మాటికి సూటిగా
నాటెడు బల్లెంపు టెక్కెగముల

తే. నతిమితతిమిన భయమున విఱిగి జరిగి
నిజబలంబుల ఢాకకు నిల్వకరులు
శరణుఁ జొచ్చిన వారలఁ గరుణఁ జూచి
యచటి దుర్గస్థలంబుల నాక్రమించె. ౮

వ. అనంతరం బొక్కహమ్మత్తున నుమ్మత్తూరు శివసముద్ర
స్థలంబుల నెసంగు గంగరాజు నొడయులనోడించి శ్రీరంగ
పట్టణంబు నిరీక్షించి పరాక్రమక్రీడలు గ్రక్కదల నక్కడి
సంతుల నాయకునిం గటాక్షించి చంచత్ప్రతాపంబున
విజాపురంబుగడి దుర్గంబు చాయం జనుదెంచు సమయం
బున. ౯

ఉ. శ్రీలఁ జెలంగు నానృపతిశేఖరుధాటికి నిల్వ కెంతయున్
జాలిఁ బొందియచ్చటి రసాతల నాయకులాత్మలన్ మహాం
దోళనమంది కోటలును దుర్గములంగయికొమ్మటంచు ను
ద్వేలభయంబునన్ శరణువేడుచుఁ గానుక లిచ్చి మ్రొక్కనన్.

క. శరణాగత రక్షణమున
బిరుదాంకుఁ డతండు వారిఁ బ్రేమం గనుచున్
గరుణించి తత్పురంబుల
నెఱయం దనబలము లుంచె నిండిన వేడ్కన్. 11

వ. ఇవ్విధంబునఁ బ్రతిదినప్రవర్ధమాన శౌర్యధైర్యధుర్యుండగు
నమ్మహీమండలాఖండలుండు తొంటి రఘుమహారా
చందంబున నిఖిల రాజులుం దనకు హస్తగతంబులు సేయ
నాదవని, ముదుగల్లు, రాచూరు మొదలైన మహాస్థ
బుల నిజబలంబులుంచి మించిగోలకొండపురంబుపై నో

పూని విరోధుల గెల్తు మ
నూనపరాక్రమధురీణ యుర్వీరమణా ! 18

వ. అని పల్కుచు మహాసంరంభంబున శత్రుసైన్యంబుల
పయిం దారసిల్లి. 19

సీ. నడయాడు కొండల వడువున వేదండ
తండంబు లొండొండ మెండుకొనఁగఁ
గడలి తరంగల బెడఁగారు చందానఁ
గాండప్రకాండముల్ గడునటింప
పేదురుగుంపులు వెల్లి విరిసిన ట్లెంతెంచె
ననఁగ బల్లెము లీఁటె లతిశయింప
నంచ లంబరమున మించిన ట్లంచిత
చ్ఛత్రచామరసిత చ్ఛాయ లలర

తే. ఘంటికాకింకిణీఘణాంఘణావిరావ
భూరి భేరీరవంబులు బోరుకలగ
రాయ బలములు గవిసె గుబ్బఁపు దొరల
పౌజుపై దేవగణములు ప్రస్తుతింప. 20

వ. ఇట్లు తారొక్కని యొండొరుల మారొక్కని తమతమ దొరల
నామాంకంబు లగు బిరుదులు పేరొక్కని తొలుదొల్త
యులబలంబు లెసంగఁ దుపాకుల పెళపెళలు, పెట్లుగ్రోవుల
పెటపెటలు, జబురుజంగుల ఫిరంగుల ధమధమలు, ధమా
మీలఢమధమలు, బాణంపుఁ జివ్వల చిఱచిఱలు, బాణం
బుల జిఱజిఱలు, మనంబులంబట్టు చిఱచిఱలు, శింజినీటం
కారంబులు పరస్పరహుంకారంబులు నన్యోన్యపురస్కార
ణంబులు, నితరేతర తిరస్కారణంబులు, వివిధఘోషణంబులు,

నెఱయ ఖడ్గాఖడ్గి దండాదండి బాహాబాహిం దాఁకుచ
బెనంగుచుఁ బాయుచుఁ గ్రమ్ముచు డాయుచు నడచుచ
గ్రుమ్ముచుఁ జిమ్ముచు జిమ్ముచు నెట్టుచు వచ్చవలమెచ్చు
హెచ్చుచుం జొచ్చుచు నీటెలం గ్రుచ్చుచు బల్లెంబులఁ
మ్ముచు కేడెంబులం బమ్ముచు శిలల నువ్వుచుఁ గెఱ
నవ్వుచు తేజీల నడఁచుచు నేజాలఁ గెడపుచు లకోరీలఁ దు
ముచుఁ గొండొకసేపు రెండుబలంబులం గన్నులపండువు
చండశౌర్యంబులు వెలయ భండనం బొనర్చ నెడం దె
బడక యొక్కుమొగి తురుష్కులు ఖానుష్కాశాలంబడ
జనుదెంచు రయంబుఁ గన్గొని సంరంభంబునం బెమ్మసా
రాపులింగనృపాలుండు కృష్ణరాయకుమారకాంతున
ట్లనియె.

పంచచామరము. పరాకు రాకు రాకుమంచుఁ బారసీకభూపతుఁ
చిరాకుమీఱ దట్టమైన సింగిణీలకోరులన్
జిరాగుటాలవేసి డాసి చిల్లుపోల్లు సేయుచున్
నిరాకరించి మించి వచ్చె నేర్పుఁ జూచితే నృపా!

ఉ. పంతముతో హుటాహుటిని బాజులలో పలఁ జొచ్చి సైన్యమి
తింతలుగాఁగ ఖడ్గహతిఁ ద్రెంచెదఁ దేరిజ త్రాళ్లు మీఱలి
చెంత నెయుండి కన్గొనుఁడు శీఘ్రముగాఁ బరవీరరాజులఁ
దుంతవయాళికానిపురిఁ ద్రోచెదఁ జండపరాక్రమోన్నతిన్

క. మీ రాసమయంబున జయ
భేరీరావములు చెలఁగఁ బ్రభృథుతర సైన్య
శ్రీ రాజిలఁ దఱిమిన చో
జేరరె తమ తమ కరులు చెల్లాచెదరై.

మ. అనుచుంబల్లెము కేలఁ బూనుకొని శౌర్యారూఢులౌ కమ్మవా
ర్వేను వెంటఁబడి వేలుబల్లెములతో విఖ్యాత శౌర్యోన్నతిన్
జను దేరన్ ఘనసింహనాదములరన్ దత్సైన్యముం జొచ్చి హె
చ్చిన ధైర్యంబునఁ బారసీకతతులం జెండాడె నుద్దండుఁడై.

మ. మొనకున్వచ్చినవిచ్చుకత్తులసివేయము స్త్రీదు మేల్ రౌతులన్
గుసుమాడంగనుగల్గి పార్శ్వములయందుం గ్రమ్మునశ్వమ్ముల
న్దనబల్లెమ్మున గుమ్మెక్రమ్మఱుచు వేన్కన్ దారసిల్ జోదులన్
గనిదూరంబుదొలంగఁ జేయుఁబలుదోర్గర్వంబఖర్వంబుగన్.

క. అదండధరుఁ డటంచున్
గోదండధరు ల్గలంగఁ గుటిలారిమహా
వేదండతతులఁ గూల్చెన్
వేదండనిజాస్త్రవృష్టి వేడుకఁ జెందన్. 27

క. ఘనశరతతులం దనసా
ధనగతుల న్విసరి, రిపులు తల్లడిలఁగ హ
త్తినరయమ్మునఁ దఱుముచుఁ గ
త్తి నతఁడు దేరిజపుఁ ద్రాళ్ళు తెగఁ గోసి వెసన్. 28

వ. అట్టహాసంబు చేయు నతని బెట్టిదంపు దిట్టతనంబునకు గుట్టుసెడి యరిసైన్యంబులు తట్టుంబడినపులుఁగులగతిం గొట్టుమిట్టాడి తెఱలఁజూచు సమయంబునఁ గృష్ణరాయాధరా నాయకహరినాయకుండు చండశౌర్యంబున నుద్దండ వేదండ సమారూఢుం డగుచు నుభయచామరచ్ఛత్రమరకత కేతన ప్రభలు వెలయ నఱువదేనువేలగుఱ్ఱంబులు నాఱులక్షుల పదాదివర్గంబు నిన్నూఱుఘటంబుల యేనుంగుల్తుం గొలువ నొక్కనిబ్బరంబున సింహనాదంబులు రోదోంతరంబులు

నిండం దళములుచు జయభేరికాతాడనంబు గావింప నిర
గించిన.

మ. జలధుల్ ఘూర్ణిల్లెదిక్కరుల్ బెదరెఁ జాంచల్యంబునొందెన్
స్థలి ధాత్రీధరసంఘముల్ గదలెఁ బాతాళంబు స్వర్లోకము
న్గలఁగెన్ శత్రుభయంకరప్రకటదోర్గర్వస్ఫురత్కృష్ణరా
యలసద్భేరిధణంధణస్వనము లాశాంతంబులంబర్వఁగన్.

తే. అటుల జయభేరికారవం | బతిశయింపఁ
జెలఁగి చనుదెంచు నతనికో | ట్లలకుఁ గాఁగఁ
జెవరి బెదరి కలంగి కన్ | జెదరి తొలఁగి
గచ్చువిచ్చయ్యెఁ బారసీ | కవ్రజంబు.

వ. అయ్యవసరంబున.

ఉ. వాహినిఁ గూర్చి నీవు శర | పాళి విరోధుల ముంచితౌ నృ
వాహినులందు నెన్నఁదగు | వాహినిఁ గానె భవత్సహాయ
యూహారులన్ శరార్తినల | యించెదఁ జూడుమటంచు నెంచె
నా హరినీల నీలసలి | లావృతిఁ గృష్ణయునింపె నెంతయున్.

క. కొందలము మిగుల మదిలో
నాందోళన మంది శత్రు | లకట ఖోదా నే
మందము సీమలకుం జను
టందము గా కిచట నిల్వ | నగునే మనకున్.

ఆ. ఎందుఁ జనఁగరాని | యిక్కట్టు ప్రాపించెఁ
గృష్ణరాఁ దొడంగెఁ | గృష్ణరాయ
లివలఁ దళుమఁ జొచ్చె | నెంతయు నెఱపింపఁ
బోయి వెతలుకొన్న | చాయ యయ్యె.

తే. పదరి కృష్ణదాటి పదపద మని వచ్చి
యొక్క మన్న వాని కోర్వలేక
తిరిగినట్టు లయ్యెఁ దెలియంగ రాయల
యెదుటఁబడిన రిపులు బ్రదుకఁ గలరె? 36

తే. వెనుకముం దైన యంతనే వెనుకముందు
తోఁచకున్నది నదిదాఁటి తొలఁగు టఱిది
మనును మంత్రులుఁదారు నన్యోన్యచింత
నాత్మలోఁగుంది కడలేని యార్తిఁ జెంది. 37

వ. యథాయథ లై మదహయగజాదుల నటుఁ బెట్టి యొక్క యెదుటున నది నఱికి దాఁటుటయు. 38

తే. అటుల జయలక్ష్మిఁ గైకొని హారులఁ గరులఁ
బరులధనపంక్తులను దన వశముచేసి
వెలయు శ్రీకృష్ణరాయల విభవగరిమఁ
గాంచి కన్నులపండువు గాఁగ నపుడు. 39

తే. సరససాహిత్యరచన విస్ఫురణ మెనయ
చేరి వినుతింప మాదయగారి మల్ల
నార్యుఁ డల యలసాని పెద్దార్యవరుఁడు
ముక్కుతిమ్మన మొదలైన ముఖ్యకవులు. 40

వ. అటుఁ గదలి యవ్వల దుర్గంబగు నుదయగిరిదుర్గంబు సాధింపం దలంచునెడ నగ్గజపతిసీమం జూడఁబోయిన చారు లరుదెంచి ప్రణతు లగుచు. 41

చ. జయజయకృష్ణరాయనృపచంద్ర పురందరభోగసాంద్ర మీ
దయను గళింగదేశ వసుధాపతివర్తన మెంతయుఁ మహా

రయమునఁ గాంచి వచ్చితిమి రాజవరేణ్యుఁడతండు సంతత
ప్రియకరుఁడాశ్రితావనగరిష్ఠగుణాభరణుండు చూడఁగన్.

సీ. కుంద బృంద నవారవిందముల్ జెన్నొంది
యంద మా పొందళ్కు చందువాలు
పచ్చడాల్ హెచ్చు రాగచ్చు రాణించుడాల్
ముచ్చటల్ మించు మేల్ మచ్చగములు
కల్వరా చెల్వు రావిల్వ రాణించుఁ గ్రొం
జల్వ రాజిలు గొప్ప చప్పరములు
నిందిరా మందిరానంద రాజన్మహా
మందిరాదిక గృహాళిందములును

తే. నెందుఁ గనుఁగొన్నఁ గన్నులవిందొనర్చు
సార గోదావరీ వారిపూరవర్ధి
తామితారామ సర్వసస్యాభిరామ
నవ్యగుణధామ యాజగన్నాథపేమ. 43

గీ. అల జగన్నాథుని ప్రసాద మఖిల జనులు
స్పృష్ట దోషంబు లేక భుజింపవలయు
సన్మహా వైభవంబు బ్రహ్మాదులకును
సన్నుతింపంగ శక్యమే సార్వభౌమ ! 44

ఉ. ధీయుతుఁ డా ముకుందగజదేవు నిరంతర మెంతయున్ జగ
న్నాయకుల న్భజింపుచు జనంబులఁ బ్రోచుచ ఖండకీర్తితో
నాయత సౌధమంటపమునందు నిజాశ్రితులెల్లఁ గొల్వఁగా
శ్రీయలరంగ సింహామణిచిహ్నితపీఠమునన్ వసించెడున్.

శా. భూనాథోత్తము యొక్క వింతగలదా భూవర్త గోదావరీ
స్నానార్థం బరుదెంచు వేగుఁ గని కొండంగల్గు పాశ్చాత్యుల

రానీకంబులు చుట్టిముట్టుటయు శౌర్యస్ఫూర్తి శోభిల్ల వే
గానన్నల్వురుక్షత్రియుల్ కడఁగి పీఁకంగూల్చిరమ్మ్రాఁకలన్.
మ. అదియుంగాక మహావిచిత్రములు దేవా యొక్కపాత్రుండు బె
ట్టిదమౌఖడ్గహతిన్ మహీరుహముఁ ఖండించెన్ మహాద్భుతసం
పద ఘోటిం దుమికించె నొక్కఁడు ఘనాంభస్సేతుమధ్యోర్వి నా
సదయుం డెంతయు మెచ్చి వారి కొసఁగెన్ సద్భూషణవ్రాతముల్.
తే. అలపదార్గురు రాజులే యిలను వేడ్కఁ
నిట్టిక్షత్రియపాత్రులై పుట్టిరొక్కొ
కా దనిన నింత దోస్సారగరిమ గలదె?
కృష్ణరాయక్షితీంద్ర సత్కీర్తి సాంద్ర! 48
ఆ. విన్న కన్న కొన్ని వింత లెంతయు మీకుఁ
దెలుపవలయు, గానఁ దేట పడఁగ
విన్నవించినార మిన్ని యాకర్ణించి
కొంచె మనక చిత్తగింపవలయు. 49
వ. అని యివ్విధంబునం దెలుపు చారులవాక్యంబులు విని య
ద్భుతంబున నమ్మహీరమణుండు బహుమానం బొనరించి
కతిపయప్రయాణంబుల నగ్గజపతి పాలనంబుననుండు నుద
యగిరిప్రాంతంబు సేరి. 50

కృష్ణరాయల యుదయగిరి ముట్టడి.

తే. తనప్రతాప ప్రకాశంబు దనర బంధు
జనమనఃపద్మనికరరంజన మెలర్ప
నహిత కువలయవరగర్వ మణఁగ నుదయ
గిరికి వేవేగ నయ్యినుం డరుగుదెంచె. 51

క. వచ్చి చతురంగ బలములు
విచ్చలవిడి నాల్గు దిశల వెలయఁగ నిలిచెన్
మెచ్చ లరఁగఁ దనమహిమ వి
యచ్చరు లచ్చెరువుతోడ నభినుతి సేయన్.

సీ. ఏచాయఁ గనుఁగొన్న హేరాళమై తోఁచు
గంధాంధ సింహళగజచయాళి
యేవంక నీక్షింప హేషారవోదీర్ణ
గాంధార కాంభోజకాండ వితతి
యేదారిఁ జూచిన నాదారిన తుపాకి
బలువైన జబురు జంగులు ఫిరంగు
లేదండ గణుతింప వేదండ కరచండ
కోదండ ధరభట కోటిపటలి

తే. యెచటఁ జూచిన బల్లెంబు లీఁటెగములు
గలుగురాయల దళ మెల్లఁ గలయఁ గాంచి
యుదయగిరిచెంత నుదయించె నొక్కవింత
యనుచు దుర్గములో మంది యళుకుఁ జెంది.

క. అభిమానమునకుఁ గాన
యిభరాజు జనుంబుబోరె నెంతయు బాహా
విభవం బెలర్ప సేనా
రభసమ్మున కెదరికృష్ణరాయలతోడన్.

క. దుర్గమ మగు నాదుర్గమ
నర్గళగతిఁ దీయఁ గృష్ణునానీకములున్
దోర్గర్వమునన్ నానా
మార్గంబులఁ బోరి రపుడు మాద్యద్గతులన్.

సీ. కోటలు దుర్గముల్ కొనుచు దోఃపటులీల
ధాటిచే మించు నాకిర్వేటివారు
కంటకాహిత కంఠకలుంఠనోద్ధతలీల
దంటలై తగు తొరకగంటివారు
నిబ్బరంబుగ శత్రునికరంబు నఱగించి
ధీరులై మించు గొబ్బూరివారు
చాల దోర్బలలీల సమదారి సంఘంబుఁ
దూలించి వెలయు నంద్యాలవారు
తే. నాదిగాఁ గల్గురాజులు మేదురగతి
తుళువదొరలును బోయలు దురుసుగాఁగఁ
బ్రతిదినంబును ఘోర మహారణ మొనర్ప
నిలిచిపోరాడె గజపతిబలము లపుడు. 56

ఉ. ఠీవిగ నాకువారును గడింది రహిన్ వెలుగోటివార లా
రావెలవారు గూడుకొని రాత్రిఁబవల్ చతురంగసేనతో
నేవగఁజూచియుం దెలియనేనియు శక్యము గాని దుర్గమ
భూవరమహాళిగాంచి యొక పూఁటనె తీసె ననంచునుగ్రుఁడై

ఉ. దిగ్గున లేచి సాహసముతోఁటపడన్ మునుమున్న గాఁగ
నగ్గలికన్ జెలంగు విధమంతయుఁ గన్గొని రోషచిత్తు
లగ్గల కెక్కిరందఱు బలంబు చెలం బలరన్ రవంబుఁ
దిగ్గజముల్ వడంక బలుతెంపునగుంపులుగూడి యు

క. తనధాటి కళుకుచుంగ్ర
క్కున దుర్గముడిగ్గి కావుకా వనువారికిన్
కనుఁగొని యాభూరమణుఁడు
ఘనతరకారుణ్యరసము కడలుకొనంగన్.

తే. జడియకుఁ డటంచు నభయహస్తం బొసంగి
యమ్మహాదుర్గ మహిమకు నద్భుతంబు
నొంది యచ్చట నాప్తులనుంచి యవలఁ
జనియె నుద్దండశౌర్యప్రచండుఁ డగుచు. 60

సీ. అట కందుకూరు బెట్టదరె కాహళ శంఖ
భేరీ విరావముల్ బోరుకలఁగ
నావలఁ గొండవీ డదరె దిక్తటనటత్
సేనారజోవ్రజశ్రీలు వెలయ
మఱి కొండపలిఁ గలంగెరట న్మదేభేంద్ర
ఘంటికాఘణ ఘణంఘణలు చెలఁగ
నామీఁద వినుకొండ యల్లాడె భటసము
ద్భటసింహరవ మహోర్భటులు దనర

తే. వెండియును గల్గుకోటలు వివిధదుర్గ
తతులు తమఁదామె విడిచి కొండలకుఁ జేరి
రచటి గజపతివారిసైన్యాధినాథు
లల నృపాలుని దాడికి నిలువలేక. 61

తే. ఎదురుకాంచనముద్రలు ముద మెలర్పఁ
దెచ్చి వేవేగఁ జేతికం దిచ్చువారు
శరణు వేడుచు సాష్టాంగ మెఱఁగువారు
నైరియుత్తరమునఁ గల్గునట్టి దొరలు. 62

ఆంధ్రమూషకము.

సీ. సిద్ధిదవిషయుక్త నిశితదంష్ట్రలఁ బూని
భేదించు నెటువంటి గాదెలైన
దారుణోద్వృద్ధదంతతతిచేత ఖండించు
గుఱుతుగా నెటువంటి కోకలైన
పటుసురంగాగార భరితంబుగాఁ ద్రవ్వుఁ
బొంకాన నెటువంటి భూమి నైన
కీచుకీచు నినాద వాచాపటిమచేత
వర్ణించు నెటువంటి ప్రభువునైన
తే. సతఁడు సామాన్యుఁడే నరేంద్రాలయాంత
రంతరానేక పేటికాక్రాంతవస్తు
హరణసురధాణి యావినాయకుపతాణి
చారుతరమూర్తి మూషకచక్రవర్తి. 1

విజయవిలాసము కృతినిచ్చుట.

వ. (చేమకూర వేంకట కవీంద్రుండును) దంజాపురీనాథుఁడగు రఘునాథ మహీకాంతు ననంతశోభనగుణమ్ములలోనం గొన్ని తలంచి. 1

క. కావున నే నొనరించిన
యావిజయవిలాస మనెడి కృతిరత్నంబుఁ
గేవలభక్తినిఁ గానుకఁ
గావించెద నని తలంచి కౌతూహలినై. 2

వ. ఉన్నయెడ నొక్కనాఁడు. 3

సీ. కుందనంపుఁ బసిండి కుళ్లాయిజగలపైఁ
జొకట్లు నిగనిగల్ చౌకళింప
హురుమంజిముత్యాలసరుల చట్టుపైఁ గొప్ప
పతకంపుహారముల్ పరిఢవిల్ల
వెలఁజెప్పరాని కెంపులపంకజము దాడి
పీతాంబరంబు పైఁ బెరిమ నెఱప
గబ్బిమన్నె కుమార గండపెండేరంపు
జిగి పదాగ్రంబుపైఁ జెంగలింప

తే. దొరల మంత్రులఁ గవుల నాదరణ సేయు
కరము కంకణకాంతి నగ్గలడల నిండ
నిండుకొలువుండెఁ గన్నులపండువుగను
ఠీవి నచ్యుతరఘునాథ భూవరుండు. 4

తే. అట్టు లొడ్డోలగం బున్నయవసరమున
వినయభయసంభ్రమములు నావెంటనంట
ననుఁ గృపాదృష్టిఁ జల్లఁగాఁగనుచు నుండ
సమ్ముఖంబున కరిగి యంజలి ఘటించి. 5

ఉ. శ్రీరసభావముల్ వెలయఁజెప్పి ప్రబంధము లెన్ని యేనిమీ
పేరిట నంకితంబిడిన బిడ్డల నెందఱఁ బేరు పెట్టినన్
దీఱునె మీఋణంబయినఁ దెచ్చితిఁ గానఁ బరిగ్రహింపు మ
య్యా! రఘునాథభూపరసికాగ్రణి మామక కావ్యకన్యకన్.

క. అని విన్నవింపఁ జిత్తము
ననలొత్త బరిగ్రహించి నాపై నింతిం

తనరాని వత్సలత్వము
కనిపింపఁగ హర్షభర విశేకస్వరముఖుఁడై.

తే. కలనయిన మిమ్ముగా కన్యుఁగొలువ నంటి
కృతు లొకరి కీను మీకె యంకితము లంటి
పలికినప్రతిజ్ఞ చెల్లింపవలదె యిట్లు
వాఙ్నియమరూఢి నీయంతవాఁ డికేఁడీ ? 8

క. వాసించుఁ గవిత చెప్పిన
వీసర వో వొకట భక్తివిశ్వాసంబుల్
నీసొమ్ములు సామాన్యుఁడ
వే! సూర్యవరప్రసాదివిజ్ఞగ మెఱుఁగన్. 9

క. ప్రతిపద్యమునందుఁ జమ
త్కృతి గలుగం జెప్పనేర్తువెల్లెడ బెళుకౌ
కృతి వింటి మపారముగా
క్షితిలో నీమార్గ మెవరికిఁ రాదు సుమీ. 10

తే. క్షత్రధర్మమె గద నీకు గలదిమొదలఁ
దమ్ములు సుతుల్ హితులు గూడ మమ్ముఁగొలిచి
తిపుడు కృతియును జెప్పి మా కింపొనర్చి
తొకటఁగా దన్నిటను బ్రయోజకుఁడ వీవు. 11

తే. అని సుధామధురోక్తుల నాదరించి
మంజులపదార్థభూషణాంబర కదంబ
కరితురంగాదివాహనోత్కరము లిచ్చి
న న్నసాధారణముగ మన్ననయొనర్ప. 12

చ. అభినవభోజరాజ బిరుదాంకుడు శ్రీరఘునాథశౌరికిఁ
శుభమతి నేలినందులకు సూడిదచేసితి న్నారు మిక్కిలిఁ

సభలఁ గణింప మన్ననలొసంగి పర్వఁ బ్రబంధము నింతయుం బ్ర
ప్రభునకు నంకితంబొనరఁ బంగలిగింగద యంచు వేడు

ఉ. ఆనతి యిచ్చెనా యది శిరోలాంకుర! మెవ్వని నేని మెచ్చి
వానిఁ గృతార్థుఁ జేయుఁ; బగవాఁడయినన్ శరణంబు చొచ్చె
యానరు నేర మెంచక, తనంతటి వాని నొనర్చు; నిచ్చిన
యేనుఁగు పాఁడి, యీఁడుగలదే రఘునాథనృపాలమౌళి!

ఉ. ఎందును విద్య లేదె యెఱుఁగ రెవ్వ; రెఱింగినఁ గొంత మాత్ర
యాదును సాహితీరసమహత్త్వ మెఱుంగ, రెఱింగి రేని
యంద మెఱుంగలే రెఱింగినప్పటికిన్ విని మెచ్చి యీఁ
న్నంవఁగ నచ్యుతేంద్ర రఘునాథవిభుండె ప్రవీణుఁ డన్నిఁట

సీ. సింహాసనము నూట శిథిలమాటలు విని
గట్టిగా నిలుపఁ గంకణముఁ గట్టెఁ
గోటిసంఖ్యలు మీఱఁ గూర్చిన ధనరాశిఁ
గొల్చువారల కిచ్చెఁ గొల్చినలెన
తుండీర పాండ్యాది మండలాధిపులపైఁ
దండెత్తి గెలిచె నుద్దండ మహిమ
నేల యీనినయట్లు నిలిచిన వైరులఁ
బంచ బంగాళమై పాఱఁ దఱిమె

తే. గర్వితారాతి మస్తక ఖండ నోత్థ
రక్తధారానుషంగాతి రక్తధార
నిజకృపాణికఁ గావేరి నీటఁ గడిఁగె
నిఖిల గుణశాలి రఘునాథ నృపతిమౌళి.

వ. అట్టి గుణనిధి కభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పం
బూనిన విజయవిలాసంబను శృంగార ప్రబంధంబునకుఁ
గథాక్రమం బెట్టి దనిన. 17

కృష్ణరాయల పట్టాభిషేకము.

వ. ఇట్లు వీరనరసింహ ధరాఖండలుండు మహేంద్రవైభవంబున
విద్యానగరం బేలుచు నొక్కనాఁడు. 1

తే. తమరు పెద్దల రైతి రీ । త్రతటినిఁ గృష్ణ
రాయ లనుపేరి మత్పుత్ర । రత్నమునకుఁ
దనరఁ బట్టంబుగట్టెద । ఘనత మీఱ
ననుచు నప్పాజితోన । మంత్రనము చేసి. 2

మ. సరసీజాక్షుని సత్కృపాగరిమచే । సత్కీర్తి రాజింపఁ గా
ధరణీరక్షణదక్షతన్ వెలయు పుత్త్రాగ్రిమ్ము రమ్మించుఁ బం
గరుడాల్పద్దమెఱుంగుటుంగరము వేడ్కన్ గృష్ణరాయక్షితీ
శ్వరుహస్తంబుననుంచె భూవరుఁడు రాజేంద్రాజధర్మస్థితిన్. 3

క. సత్రాజిద్ధరణీపతి
మిత్రుఁడు రత్నంబొసంగ । మెఱసినరీతిన్
జిత్రముగఁ గృష్ణరాయధ
రిత్రీపతియుంగరంబు । శ్రీ నొప్పారెన్. 4

సీ. ప్రణుతింప నతఁడు తో । రణగట్టుఁ బరసీమ
లనురీతి నూత్నతో । రణము లెసఁగ
రిపులఁ జండించి సత్కృపఁ । దత్సుతుల నిల్పు
నట్లు ద్వారములందు । ననఁటు లమర

విలిఖించు నతఁడు దిక్కులఁ జయస్తంభాళి
నను మాడ్కిఁ జిత్తర్వు హర్వు లలర
వెలయు నిట్లతనికీర్తులు దిక్తటుల నన్ను
సరణి ముత్తెపుఁ బ్రముగ్గు జగ్గు లమర

తే. నభినవాలంకృతస్ఫూర్తి నతిశయించె
నప్పురిరత్న మపుడు మహాద్భుతముగ
ప్రకటమహిమల శ్రీకృష్ణ రాయనృపతి
శ్రీకరంబైన పట్టాభిషేకవేళ.

మ. సరగం దెచ్చిరి భూసురోత్తములు కృష్ణాగౌతమీజాహ్న
వరణాసూర్యసుతాకవేరతనయావారాశిముఖ్యాంబువుల్
గరిమం గాంచనరత్నకుంభతతులం గారుణ్యవిశ్వాసత
త్పరులై యెంతయుఁ గృష్ణరాయవిలసద్రాజ్యాభిషేకార్థమై

తే. శంఖకాహళభేరీప్రచండవాద్య
తతరవంబులు భూనభోంతరము నిండ
బ్రాహ్మణుల్ కృష్ణరాయధరావరునకుఁ
జెలఁగి పట్టాభిషేకంబుఁ జేసి రెలమి.

సీ. చక్కెఱవిలుకాని చక్కందనము గల్గి
చొక్కమౌ నార్వీటి బుక్కరాజు
సాకల్యముగఁ గీర్తి సర్వదిక్తటులందుఁ
బ్రాకటస్థితి నించు నౌకువారు
కంటకరాజన్య గర్వంబు లడఁగించి
లీలచే మించు నంద్యాలవారు
ధాటీనిరాఘాట ఘోటీహతవిరోధి
కోటులై వెల్గు వెల్గోటివారు

తే. చణ్డతరశౌర్యు లగు కురా సానివారు
బూదహాలివారు మొదలైన భూమిపతులు
గొలువఁ బట్టాభిషిక్తుఁ డై చెలువు మీఱె
రమ్యగుణపాళి శ్రీకృష్ణ రాయమౌళి. 8

సీ. అన్నన్న యతఁడు సిం హాసనం బెక్కిన
నిభరాజు తాఁగొండ లెక్కఁదొడఁగె
నయ్యారె యతఁడు ప ట్టాభిషిక్తుండైన
సింధురాణ్ణేత్రముల్ చెమ్మగిల్లె
హైసరే యతనిపే రనినమాత్రముననే
కురుదేశ మేల్రాజు గుండె లదరె
నోహో యతఁడు ఖడ్గ మొక్కింత ముట్టిన
సకలారిసంఘము ల్సంచలించె
తే. మాయురే నరసింహకు మారరామ
చంద్రశౌర్యనితాంతరా జత్సమాఖ్య
కృష్ణరాయాభిధాన వ రిష్ఠుఁడేలు
ధర్మముల్ ధాత్రిలో యథా ర్థంబు గాఁగ. 9

శా. శ్రీలీలాత్మజ కృష్ణరాయ సమరో ర్వి న్నీదు వైరిక్షమా
పాలుర్వేఁగి హయాధిరూఢులగుచున్ బాఱన్ వనీశాఖిశా
ఖాలగ్నాయత కేశపాశులయి యూఁగన్ గేకిసల్గొట్టి యు
య్యాలో జొంపములంచుఁ బాడుదురుభిల్లాంభోజపత్రేక్షణల్.

సూరకవి : గంగాభవాని

సీ. బ్రహ్మాండభాండసం పత్తి కుక్షిని గల్గు
పద్మనాభుని పదా బ్జమునఁ బుట్టి
సకలరత్నాకర స్థాన మైయుప్పొంగు
నంబుధీశుని చర ణంబు ద్రొక్కి
పరమ తత్త్వజ్ఞుఁడై పరగు శంతనమహీ
రమణు వామాంక భాగమునఁ జేరి
యఖిలలోకాధీశుఁ డై మించి విహరించు
శివు జటాజూటాగ్ర సీమ నిలిచి
తే. తనరు నీవంటి ధన్యకు త్తమము గాదు
పూసపాటి మహాస్థాన భూమియందుఁ
గాలు ద్రొక్కంగ నోడుఁ జం డాలుఁ డైనఁ
గదలు మిట మాని దివిజగంగా భవాని.
సీ. కృతకాద్రు లాయెనా కీలోగ్రఫణిఫణా
నేకఫూత్కారవ ల్మీకచయము
విరిదోఁట లాయెనా కలుష కంటకకంట
కాంకుర విస్ఫురి తాగ చయము
పుప్పుఁబాన్పు లాయెనా నవమంజుల శ్వేత
లవణాలవాల మా చవిటి నేల
బొమ్మరిండ్లాయెనా భూరి భేకాండజా
ధారమై తనరు కేదారచయము
తే. నీకు విహరింప వసతులై నివ్వటిల్లెనె ?
చిన్ని పొలములు, పేదల క్షేత్రములకు

ఘ్రాతుకత్వంబు సేయు మహాష్కరులు కలరె ?
కదలు మీట మాని దివిజగంగా భవాని.

—అడిదము సూరకవి.

మహాకవీంద్రులు.

కవితా కన్యకు నలుగురు
కవి జనకుడు, భట్టు దాదిగా గణుతింపంగా
నవరసరసికుడె పెనిమిటి
యవివేకియె తోడబుట్టుగ వనవేమనృపా! 1

—చాటువు.

జనని సమస్తభాషలకు సంస్కృతభాష ధరాతలంబునన్
ఘనలలితార్థగౌరవవికాసి తెనుంగభిరమ్యమంతకున్
గనఁగొనఁ జూతబీజమునకంటెను గోమలపత్రపుష్పశో
భనమృదు పల్లవాభినవబాలరసాలము సొంపు నింపదే? 2

—శ్రీపర్వతపురాణము.

పరగన్ భారత కల్పనారతులు శబ్దస్ఫూర్తి సంధింప ని
ర్భరవృత్తిన్ బరమేశపోతఘనులాలంకారములూర్పఁ జూ
పరులైనట్టి పితామహాద్యులు నుతుల్ ప్లాటింపనర్తించు నీ
పరసాంధ్రోక్తివధూటికేను సుమనస్సంపూర్తిఁగావించెదన్.

—వేంకటార్యుడు.

ఈశుచేఁ గాంచి సాహిత్యవిద్య ధరిత్రి
నిల్పినయట్టివాణిని భజించి
శ్లోకార్థమునఁ జంద్రజూటు మెప్పించి యు
ష్ణార్థముల్ గొన్నమల్హణు నుతించి

గద్యంబు చెప్పి శంకరునిచేఁ గరములు
ప్రతిభతోఁ బడసిన బాణుఁ బొగడి
శతకంబు చెప్పి భాస్కరుని మెచ్చఁగఁ జేసి
యురుదేహుఁ డైన మయూరుఁ గొలిచి
తే. భవుని మెప్పించి కన్నులుఁ బండి దెచ్చి
వనిత కిచ్చిన కాళిదాసునకు మ్రొక్కి
హరునివినుతులచే బాసలాడఁ జేసి
నట్టిభట్టుని నన్నయభట్టుఁ దలఁతు.

— పెదపాటి

సీ. శబ్దశాసనకావ్య సంఘట్టనక్రమా
నందితబుధవర్యు నన్నపార్యు
నుభయభాషారచనోన్నిద్రభద్రవ
చోరాజిఁ దిక్కన సోమయాజి
లక్ష్యలక్షణకళాలంకారసౌభాగ్య
సత్కావ్య విన్యాసు శంభుదాసు
ఛందోనిబంధనచాతురీధౌరేయు
వాగ్ధాము వేములవాడభీము
తే. రసికజనపద్మదిననాథు రంగనాథుఁ
బ్రకటకృతికర్మనిస్తంద్రు భాస్కరేంద్రు
నమితరసభావు శ్రీ త్రిపురారిదేవు
సూక్తిమిధాము నాచనసోముఁ దలఁతు.

— ఆంధ్రకవి రామ

సీ నన్నపార్యుఁడు ప్రబంధప్రౌఢవాసనా
సంపత్తి సొంపుపుట్టింప నేర్చుఁ

సీ. అల విన్నకోట పెద్దన లక్షణజ్ఞత
శబ్దశాసను విశేషశబ్దశుద్ధి
ప్రాబంధిక పరమేశ్వరు నర్థమహిమం బు
భయకవిమిత్రుని పదలలితత
శ్రీనాథు వార్తాప్రసిద్ధి నాచనసోము
భూరికాఠిన్యంబు పోతరాజు
యమకవిధము మల్లయమనీషి చిత్రంబు
పింగళి సూరకవివరు శ్లేష

తే. యాంధ్రకవితాపితామహు నల్లికబిగి
ముక్కు తిమ్మన తేటయు భూషణుని య
లంకృతియు నీకె కలదా తెలంప లక్ష
ణకవియప్పయ వేంకటేశుకవిచంద్ర. —గణపవరపు వేంకటకవి.

తే. అల్లసానివాని యల్లికబిగిసొంపు
ముక్కు తిమ్మనార్యు ముద్దుపలుకు
పాండురంగవిభుని పదగుంభనంబును
గాకమానిరాయ నీక తగుర. మూర్తికవి.

ఉ. శిష్టకవిత్వవైఖరివిచిత్రత రాఘవపాండవీయము
త్కృష్టముగా రచించి జగదేకనుతు ల్గని ధాత్రిలో నవ
స్రష్టయనంగఁ బద్మభవ సన్నిభుఁడైన మహాకవీశ్వరా
భీష్టతమప్రభావుఁడగు పింగళిసూరకవీంద్రుఁ గొల్చెదన్
—శివరామాభ్యుదయము.

క. చిన్నన్న ద్విపద కెఱఁగును
బన్నుగఁ బెదతిరుమలయ్య పదమున కెఱఁగున్
మిన్నంది మొరసె నరసిం
గన్నకవిత్వంబు పద్య గద్యశ్రేణిన్. —చాటువు.

క. కాకులవలెనింటింటను, గాకవులున్నారు; హంసకైవడి భువిలో
శ్రీకామనీకేతగురా, యేకడనుడిఁబాలునీరు నేర్పఱుపంగన్.
— కామేశ్వరకవి

ఉ. పూర్వకవీంద్రులంగొలుచు పూసిని యిప్పటివారిఁ గొల్తుని
ర్గర్వత; నిక్కవీంద్రులు పురాణకవీంద్రులకంటెఁ దక్కువే?
యుర్వినినేఁటివారగుట నొచ్చెమె నేఁడును దామ్రపర్ణిలోఁ
బూర్వపుముత్తియంబులను బోలిన మౌక్తికరాజి లేదొకో?
— జైతరాజునువ్వమ్మయ.

సీ. సకలవిద్యలయందుఁ జర్చింపఁ గవిత యు
త్కృష్టమం డ్రదది నిత్య కీర్తిఁ గొలుపు
నర్థాప్తిఁ గొలుపు నా వ్యవహారలక్షణం
బెఱిఁగెడుఁ గొలుపు న నేకవిధము
లగునమంగళముల హరియించుఁ గొలుపు సు
చిరనిత్యసౌఖ్య సంసిద్ధిఁ గొలుపు
సొనరఁ గాంతాసమ్మి తోపదేశంబునఁ
బ్రీతిమై హితమాచ రించుఁ గొలుపు
ఆ. నయ్యెఁ గానఁ బెద్ద లాచరించెద రంచు
నేర్పుగొలఁదిఁ గృతియొ నర్పఁ బూని
యస్మదీయకృతికి నధిపతిఁ గావింప
నర్హుఁ డెవ్వఁ డొక్కొ యని తలంతు. — అనంతామాత్యుఁడు.

ఉ. బాలరసాలసాలనవ పల్లవకోమల కావ్యకన్యకన్
గూళలకిచ్చి యప్పడుపుఁ గూడుభుజించుటకంటె సత్కవుల్
హాలికులైననేమి గహనాంతరసీమల॥ కందమూల కౌ
ద్దాలికులైననేమి నిజ దారసుతోదర పోషణార్థమై. 15
— పోతనామాత్యుఁడు.

మహాపురుషులు.

సీ. హిమాచలముదాఁక నేకచ్ఛత్రంబుగా
భువి యేలె మీ తాత బుద్ధవర్మ
మీ తాత కురియించెఁ మెఱసి మాధవవర్మ
గరిమతోఁ బెజవాడఁ గనకవృష్టి
పాండ్య కేకయ చోళ వరవీర బలములఁ
దెగటార్చె మీ తాత దేవవర్మ
పిడుగుము త్రియముగా వడి నేసె మీ తాత
భీకరంబుగఁ జిక్క భీమనృపతి
తే. చండవిక్రమ ఘనవంశ జలధిచంద్ర
బాపు నగధీర రణరంగ భైరవాంక
పొసఁగ నెవ్వారు నీసాటి పూసపాటి
రాచవిభుతమ్మ యుద్దండ! రాచమాన.

కాకతీయప్రభువు.

సీ. పూర్వాపరాబ్ధులు పొలిమేర లై యుండ
నేరాజు జగమెల్ల నేలఁ గలిగె
లక్షించఁ దొమ్మిది లక్షల విలుకాండ్రు
రేరాజు బలమందు నెనసి యుండ్రు
ధరణి డెబ్బదియేడు గురునాయకోత్తము
లేరాజు సేవింతు రిచ్చగించి
దాక్షిణాత్యుల నెల్లఁ దఱిమి జయస్తంభ
మేరాజు నిలిపె రామేశ్వరమున
తే. నతఁడు కాకతివీరరుద్రావనీశుఁ
డమ్మహారాజు చెప్పంగ నలరె ధాత్రి

రాజశేఖరుఁ డెంతయు రమణతోడ
జగము పాలించు భూలోక చక్రవర్తి.

అనవేమనృపాలుఁడు.

క. కొంచెపు జగములలోపల
నంచితముగ నీదుకీర్తి యనవేమనృపా!
మించెఁ గరిముకురంబునఁ,
బంచాక్షరి శివుఁడు, మదిఁ బ్రపంచముఁ బోలెన్.

తే. పందికొమ్మెక్కి పెనుబాము పడగ లెక్కి
మేటితామేటి వీఁపెక్కి మెట్ట లెక్కి
విసివి వేసారి యనవేము విభునిఁ జేరి
రాణివాసంబుఁ గనఁ గాంచె రత్నగర్భ!

చ. వెలమకులంబునందు నిలు వెల్లరు కాంతలటంచుఁ బల్కిన
ప్పలుకు లబద్ధమయ్యెఁ గులపావనుఁడీఘనుఁ డప్పరాయరా
ట్కలభముకీర్తికాంత కృతికాంత మహీజయకాంత యిప్పుడీ
కలియుగమంతటన్ దిరుగఁగాఁ గనుగొంటిమిచిత్రమారయన్.

వాసిరెడ్డి వేంకటాద్రిప్రభుఁడు.

తే. వైభవోపేంద్రుఁ డైనట్టి వాసిరెడ్డి
వేంకటాద్రీంద్రుఁ డొకపెండ్లి వేళయందుఁ
బిన్నదొరలకు నత్తరుఁ గొన్న కర్చు
పృథ్విఁ గల రాచవారికిఁ బెండ్లికర్చు!

క. వెన్నెలవలెఁ గర్పూరపుఁ, దిన్నెలవలె నీదుకీర్తి దిగ్దేశములం
దౌన్నత్యంబున వెలసెను, విన్నావా వాసిరెడ్డి వేంకటనృపతీ.

పూసపాటి విజయరామ రాజు.

ఉ. రాజు కళంకమూర్తి రతిరాజు శరీరవిహీనుఁ డంబికా

రాజు దిగంబరుండు మృగరాజు గుహాంతరసీమవర్తి
భ్రాజిత పూసపాడ్విజయరామనృపాలుఁడె రాజుగా
రాజులు రాజులా పెనుతరాజులుగాని ధరాతలంబునన్

సాళువతిమ్మమంత్రి

చ. కరచరణాదు లందఱకుఁ గల్గినయంతట నే సమర్థతన్
నెఱవడిఁ గాంచ నేర్తురె మనీషివరుల్ ధరలోన నెవ
క్కరణిఘటించుచుం గృతయుగంబునఁ ద్రేతను ద్వాపర
దరయఁగ సాళ్వతిమ్మసచివాగ్రణికిన్ సమమంత్రి క

వత్సవాయి తిమ్మజగపతిరావు

ఉ. తేఁకువతోడి వత్సవయతిమ్మజగత్పతి ప్రాపు సేరితిన్
రాకు దరిద్రమాయెఁక పరాకునన్నె నగిరాకు నైన నీ
పోకలు సాగవింకఁ జెడిపోవక మాపగవారిఁ జేరుప
దీఁకొని వచ్చితేని నినుఁదిట్టక కొట్టక మాన నిమ్

మల్కిభరాముకుతుపశాహి.

ఉ. ఏడుకులాద్రులెక్కి వెస నేడు పయోధులు దాఁటి
నేడవుదీవులం దిరిగి యేడుగడన్ విహరించి కీర్తిఁ
రేడు జగమ్ములన్ వెలయ నేచిన మల్కిభరాముచం
యేడవ చక్రవర్తిపదు నేడవ రాజు ధరాతలమ్మునన్

కృష్ణరాయలు

మ. బలభిన్నాగము చెంపఁగొట్టి గిరిజాప్రాణేశు న
గ్గలజాతేక్షణ కొప్పువట్టి శశివత్సకుం జెక్కి ధట్టించి
బలరామున్ మొలఁబట్టి నీయశము భూభాగంబునన్
నాలలనామన్మథ ! కృష్ణరాయ నరపాలా రాజక

చెన్నపురి : ఆర్యభారతీప్రెస్సున ముద్రితము.—19